తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్: దత్తం నారాయణ
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
మంగళవారం
30 సెప్టెంబర్ 2025
సంపుటి : 2
సంచిక : 341
పేజీలు : 8
వెల : రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

మిగతా 2లో





- బిసి రిజర్వేషన్ల జీవో
- విడుదలతో లైన్ క్లియర్
- మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహణ
- తొలుత ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు
- తరవాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక
- వివరాలు వెల్లడించిన రాష్ట్ర ఎన్నికల కమిషనర్ కుముదిని



హైదరాబాద(తరంగాలు) తెలంగాణలో స్థానిక ఎన్నికలకు నగారా మోగింది. బిసి రిజర్వేషన్లపై భారీ కసరత్తు జరిగినా చివరకు 42 శాతం బిసి రిజర్వేషన్లకు జివో విడుదల కావడంతో స్థానికఎన్నికలకు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్ ప్రకటించింది. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో 565 మండలాల్లో 5,749 ఎంపీటీసీ, 656 జడ్పీటీసీ స్థానాలకు, 12,733 గ్రామపంచాయతీలు, 1లక్షా12వేల288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌రాణి కుముదిని ప్రకటించారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని వివరాలు వెల్లడించారు. మొత్తం ఐదు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు

## ఫర్నిచర్‌పైనా సుంకాల పెంపు..



- విదేశీ సినిమాలపై 100శాతం టారిఫ్
- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన
- భారత చిత్ర పరిశ్రమపై ప్రభావం
- నెట్‌ఫ్లిక్స్ షేరు ధరలో 1.5% తగ్గుదల

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

- ఆరు గ్యారెంటీలతో మోసం చేసిన రేవంత్ సర్కార్
- కాంగ్రెస్ మోసాన్ని గ్రహించిన రాష్ట్ర ప్రజలు
- ఏ ఎన్నికలు వచ్చినా గెలిచి తీరుతాం : కేటీఆర్



హైదరాబాద్,(తరంగాలు):స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పరాభవం తప్పదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని అన్నారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరితోపాటు పలువురు వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్సీ ఎల్.రమణ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కేటీఆర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

మిగతా 2లో

## గిన్నిస్‌బుక్ రికార్డులోకి మహా బతుకమ్మ

- 300 మంది మూడు రోజుల పాటు శ్రమించి రూపకల్పన
- ఆడిపాడిన 1354 మంది మహిళలు
- సరూర్‌నగర్ స్టేడియంలో మహా వేడుక
- కార్యక్రమంలో పాల్గొన్న జూపల్లి, సీతక్క
- మిస్ వరల్డ్, అందాల భామల సందడి
- రికార్డు పత్రాలను మంత్రులకు అందజేసిన గిన్నిస్ ప్రతినిధి స్వప్నిల్





మన్సూరాబాద్/వనస్థలిపురం,(తరంగాలు)అది భారీ బతుకమ్మ. 30-40 మంది కలిసినా ఎత్తలేనంత బరువుగల బతుకమ్మ! ఆ బతుకమ్మ ఎత్తు 63.11 అడుగులు. వెడల్పు 36 అడుగులు. ఇంతటి భారీ బతుకమ్మను పేర్చేందుకు 10.7 టన్నుల మేర వివిధ రకాల పూలను ఉపయోగించారు. 300 మంది మూడు రోజుల పాటు శ్రమించి ఈ మెగా బతుకమ్మను రూపొందించారు. 11 స్టేజీలుగా పేర్చిన ఈ మహా బతుకమ్మ కోసం తొమ్మిది రకాల పూలను వాడారు. ఎల్బీనగర్‌లోని సరూర్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో సోమవారం 'మన బతుకమ్మ' ఉత్సవాల్లో భాగంగా ఈ బతుకమ్మ స్థానికులను ఔరా అనిపించింది. కార్యక్రమంలో 10వేల మంది మహిళలు పాల్గొన్నారు. ఈ మహా బతుకమ్మ చుట్టూ 1354 మంది మహిళలు కొన్ని వరుసలుగా చేరి బతుకమ్మ ఆడిపాడారు. మరి.. ఇంతటి భారీ బతుకమ్మను పేర్చడం, ఇంతపెద్ద సంఖ్యలో మహిళలు ఆడిపాడటం మామూలు విషయమా? గిన్నిస్ అధికారులే అచ్చెరువొంది..

మిగతా 2లో

## గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

- సంక్షేమం, అభివృద్ధిలో రాష్ట్రం ముందంజ
- ప్రభుత్వంపై బిఆర్ఎస్ బురద జల్లుతూ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



హైదరాబాద్,(తరంగాలు) : బీఆర్ఎస్ పార్టీ తమపై బురద చల్లే ప్రయత్నం చేస్తోందని, కానీ రానున్న స్థానిక ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేము చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల హృదయాలకు తెలుసునని ఆయన అన్నారు.

మిగతా 2లో



## ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు

- జీఎస్టీ 2.0 సంస్కరణలపై విస్తృత ప్రచారం
- జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు
- సీఎం చంద్రబాబు

మిగతా 2లో

అమరావతి, (తరంగాలు) సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం జీఎస్టీ ప్రయోజనాలను రాష్ట్రంలోని ఇంటింటికీ తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టింది. ఇందులో భాగంగా ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం తన క్యాంప్ కార్యాల యంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# గన్నవరంలో ఉడాన్ యాత్రీ కేఫే

(మొదటి పేజి (తరువాయి)

ఈ సందర్భంగా ప్రయాణికులకు కెఫేలో కాఫీని ఆయనే స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో ప్రయాణికుల అభిప్రాయాలను కేంద్ర మంత్రి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కేంద్ర మంత్రి చేతుల మీదుగా ఇలా కాఫీని అందుకోవడం ఆనందంగా ఉందని ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమ్మ పేరుతో ఒక చెట్టు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. విమానాశ్రయం ఆవరణలో మొక్కను నాటారు.నంతరం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. విమానాశ్రయ అధికారులు, ప్రయాణికుల తో కలిసి ఇంత పెద్ద కార్యక్రమం చేయడం తనకు సంతోషంగా ఉందన్నారు. 10 ఏళ్ల క్రితం దేశంలో కేవలం 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండేవన్నారు. ప్రస్తుతం వాటి సంఖ్య 160కి చేరిందని చెప్పారు. ఇన్ని విమానాశ్రయాలు ఉండడం వల్ల.. చిన్న పట్టణాలకు కూడా ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పట్టణాలకు సైతం ఎయిర్ కనెక్టివిటీ ఇవ్వడం వల్ల సామాన్యులు సైతం విమానాల్లో ప్రయాణిస్తున్నారని చెప్పారు. ఇక విమానంలో ప్రయాణిస్తున్న సామాన్య ప్రయాణికుల నుంచి ఫీడ్ బ్యాక్ సైతం తాము తీసుకున్నామని వివరించారు. విమానాశ్రయాల్లో తినుబండారాలు అధిక ధరలకు విక్రయిస్తున్నారంటూ ఈ సందర్భంగా తమకు ఫిర్యాదులు అందాయన్నారు. వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తొలిసారి ఉడాన్ యాత్రీ కెఫేను ముంబై విమానాశ్రయంలో ప్రారంభించామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. దీనికి ప్రయాణికుల నుంచి అనుహ్య స్పందన వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ యాత్రి కెఫేను గన్నవరంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని నాని, విమానాశ్రయ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. గన్నవరం విచ్చేసిన కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. సోమవారం విజయవాడ ఉత్సవ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలాగే ఇంద్రకీలాద్రిపై కొలువు తీరిన దుర్గమ్మ వారిని సైతం కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు దర్శించుకున్నారు.

.

# గత పదేళ్లలో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం

బీఆర్ఎస్ పెద్దలు 10 సంవత్సరాల్లో రాష్ట్రంలో ఆర్థిక, పాలన వ్యవస్థలను విధ్వంసం చేస్తే ప్రణాళికా ప్రకారం వాటిని సరి చేసుకుంటూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతులు, మహిళలు, యువత కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వారి హృదయాలకు, మనసులకు బాగా తెలుసు అని ఆయన అన్నారు. సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, ఇందిరమ్మ ప్రభుత్వం బీసీల దశాబ్దాల కోరికను నెరవేర్చిందని ఆయన అన్నారు. ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి సర్వే నిర్వహించి బీసీలకు 42? రిజర్వేషన్ కల్పించామన్నారు. ( అలాగే ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి హామీలు ఇచ్చి బీఆర్ఎస్ పెద్దలు అమలు చేయలేదు అన్నారు. లక్ష రూపాయల రైతు రుణమాఫీని 10 సంవత్సరాల్లో కూడా పూర్తిగా చేయలేకపోయారని డిప్యూటీ సీఎం విమర్శించారు. లక్ష కోట్లు పెట్టి కట్టిన కాలేశ్వరం కుంగిపోయిందన్నారు. అయితే కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో 99 శాతం నెరవేర్చిందన్నారు. యువతకు గ్రూప్ 1, గ్రూప్ 2 తో పాటు ఇప్పటికే 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రైతు భరోసా, 29 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ఉచిత విద్యుత్తు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, సన్న ధాన్యం సాగు చేసే రైతులకు క్వింటాకు 500 చొప్పున బోనస్, 5 లక్షలతో ఇందిరమ్మ ఇల్లు రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణం ఇందుకుగాను 22,500 కోట్లు ఖర్చు చేస్తున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు.

# గిన్నిస్‌బుక్‌లోకి మహా బతుకమ్మ

(మొదటి పేజి (తరువాయి)



గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్సులో చోటు కల్పించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ సంస్థ ప్రతినిధి స్వప్నిల్ ఈ వేడుకను వీక్షించారు. గతంలో 36.08 అడుగుల ఎత్తున్న బతుకమ్మ చుట్టూ 474 మంది చేరి ఆడారని.. ఆ రికార్డును ఈ మహా బతుకమ్మ బద్దలు కొట్టిందని స్వప్నిల్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి, మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క ముఖ్య అతిథులుగా విచ్చేశారు. నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవల్‌పమెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, ప్రజాగాయకురాలు విమలక్క, సాంస్కృతిక సారథి చైర్‌పర్సన్ వెన్నెల విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. భారీ ఎత్తుతో కూడిన బతుకమ్మ, భారీ సంఖ్యలో మహిళలు ఆడిపాడటానికి సంబంధించి రికార్డు పత్రాలను గిన్నిస్ ప్రతినిధి మంత్రులకు అందజేశారు. విమలక్క, ప్రముఖ సినీ గాయని గీత తమ గాత్రంతో ఆకట్టుకున్నారు.

# ఫర్నిచర్‌పైనా సుంకాల పెంపు..

వాషింగ్టన్, సెప్టెంబరు 29: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోమవారం మరోసారి టారిఫ్‌ల కొరడా ఝుళిపించారు. ఈసారి విదేశీ సినిమాలపై సుంకాలను 100% మేర పెంచారు. విదేశీ ఫర్నిచర్‌పైనా సుంకాలను పెంచనున్నట్టు వెల్లడించారు. ఇందుకు సంబంధించిన వివరాలను తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. వినోద, తయారీ రంగాల ఉద్యోగాలను తిరిగి అమెరికాకు తీసుకొచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ట్రూత్ సోషల్‌లో పోస్టులు పెట్టారు. హాలీవుడ్‌పై దృష్టి సారించిన ఆయన విదేశీ పోటీదార్ల కారణంగా సినిమా పరిశ్రమపై అమెరికా ఆధిపత్యం తగ్గిందని అభిప్రాయపడ్డారు. "మన సినీ నిర్మాణ వ్యాపారాన్ని ఇతర దేశాలు దొంగిలించాయి.చిరకాలంగా, ముగింపంటూ లేకుండా సాగుతున్న ఈ సమస్యను పరిష్కరించడానికి అమెరికా బయట నిర్మించిన అన్ని సినిమాలపై 100%టారిఫ్ విధించాలని ప్రతిపాదిస్తున్నా" అని పేర్కొన్నారు.

# మోగిన స్థానిక ఎన్నికల నగారా

(మొదటి పేజి (తరువాయి)

**దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తామని వివరించారు.** ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తామని అన్నారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని వివరించారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతామన్నారు. నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగుతుందని ఎస్ఈసీ తెలిపారు. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాణికుముదిని వివరించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ ప్రకటించింది ఎన్నికల కమిషన్. ఇందుకు సంబంధించి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరిపామన్నారు ఎన్నికల అధికారులు. ఇక ఎన్నికల్లో భాగంగా 565 మండలాల్లో ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ స్థానిక సంస్థల ఎన్నికలు మొత్తం మూడు దశల్లో జరగనున్నాయి. ఇందులో భాగంగా అక్టోబర్ 23న ఎంపీటీసీ, జడ్పీటీసీమొదటి విడత ఎన్నికలు జగనున్నాయి. ఇక అక్టోబర్ 27న ఎంపీటీసీ, జడ్పీటీసీ రెండో దశ ఎన్నికలు జరగనుండగా.. అక్టోబర్ 31న మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. నవంబర్ 4న రెండో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జగనున్నాయి. ఇక చివరగా నవంబర్ 8న మూడో దశ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు ముగిసిన తర్వాత నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. మొత్తంగా రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. కోర్టు కేసుల కారణంగా ఇక్కడ ఎన్నికల నిర్వహణ సాధ్యం కావడం లేదని, హైకోర్టు ఆదేశాల మేరకు ఈ స్థానాల్లో ఎన్నికలు జరగబోవని తెలిపారు. ములుగు జిల్లాలోని 25 గ్రామ పంచాయతీలు, కరీంనగర్ జిల్లాలోని 2 పంచాయతీలకు ఎన్నికలు లేవని స్పష్టం చేశారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు– తొలివిడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11
పరిశీలన: అక్టోబర్ 12
నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 15
ఎన్నికల తేదీ– అక్టోబర్ 23
ఓట్ల లెక్కింపు– నవంబర్ 11

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు– రెండో విడత
నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 13
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 15
పరిశీలన: అక్టోబర్ 16
నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 19
ఎన్నికల తేదీ– అక్టోబర్ 27
ఓట్ల లెక్కింపు– నవంబర్ 11

గ్రామ పంచాయతీ ఎన్నికలు– తొలి విడత



నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 17
స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 19
పరిశీలన: అక్టోబర్ 20
నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 23
ఎన్నికల తేదీ, ఫలితాలు– అక్టోబర్ 31

గ్రామ పంచాయతీ ఎన్నికలు–రెండో విడత
నామినేషన్ల స్వీకరణ– అక్టోబర్ 21
చివరి తేదీ: అక్టోబర్ 23
పరిశీలన: అక్టోబర్ 24
నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 27
ఎన్నికల తేదీ, ఫలితాలు– నవంబర్ 4

గ్రామ పంచాయతీ ఎన్నికలు–మూడో విడత
నామినేషన్ల స్వీకరణ– అక్టోబర్ 25
చివరి తేదీ: అక్టోబర్ 27
పరిశీలన: అక్టోబర్ 28
నామినేషన్ల ఉపసంహరణ– అక్టోబర్ 31
ఎన్నికల తేదీ, ఫలితాలు– నవంబర్ 8

# ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు

సంస్కరణల ప్రయోజనాలను ప్రజలు, వినియోగదారుల్లోకితీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేసేందుకుగాను రాష్ట్ర వ్యాప్తంగా 65 వేల సమావేశాలు, కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణయించారు. వచ్చే నెల 19వ తేదీ వరకు వేర్వేరు థీమ్‌లతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేబినెట్ కమిటీకి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. దీనిపై అధికారులు మాట్లాడుతూ ఇప్పటికే 'ఇంటింటికీ జీఎస్టీ ఫలాలు' థీమ్‌తో నిత్యవసరాలు, ఔషధాలు, స్టేషనరీ, వస్త్రాలు, క్రీడా వస్తువులు, రవాణా, మహిళలు, చిన్నారులకు సంబంధించిన వస్తులపై పన్నులు తగ్గిన అంశాన్ని విస్తృతంగా ప్రచారం నిర్వహించామని, క్షేత్రస్థాయిలో వీటిపై అవగాహన కల్పించామన్నారు.

థీమ్‌ల వారీగా విస్తృత ప్రచారం:

అన్ని వర్గాలకు జీఎస్టీ తగ్గింపు ప్రయోజనాలు తెలిసేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు చేపట్టింది. సెప్టెంబర్ 30 నుంచి అక్టోబర్ 19వ తేదీ వరకు వ్యవసాయం, ఎంఎస్ఎంఈలు, చేనేత ఉత్పత్తులు, ఆక్వా, విద్యారంగం, బీమా, ఎలక్ట్రానిక్స్, ఈ కామర్స్, భవన నిర్మాణ రంగం, టూరిజం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్, ఆటో మొబైల్స్, తదితర అంశాలపై రంగాల వారీగా ఆయా శాఖలు ప్రచారం చేపట్టాలని సీఎం సూచించారు. రైతులకు అవగాహన కల్పించేలా ట్రాక్టర్ ర్యాలీలు, యంత్రాల ప్రదర్శన చేపట్టాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఆప్కో, లేపాక్షి, ఒక జిల్లా–ఒక ఉత్పత్తి పేరిట మేళాలు, ఎంఎస్ఎంఈ యూనిట్లలో తయారయ్యే ఉత్పత్తులు, దానికి సంబంధించిన పన్నుల తగ్గింపుపై ప్రచారం నిర్వహించేలా చూడాలన్నారు. సెలూన్లు, యోగా సెంటర్లు, జిమ్‌లలో జీఎస్టీల తగ్గింపు వల్ల ధరలు ఎంత వ్యత్యాసం వచ్చిందో అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

విద్యార్థుల్లోనూ అవగాహన పెంచేలా కార్యక్రమాలు:

జీఎస్టీ తగ్గింపుతో స్టేషనరీ ఉత్పత్తులపైనా ధరలు గణనీయంగా తగ్గిన అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సమావేశంలో నిర్ణయించారు. వీటిపై అవగాహన కల్పించేలా విద్యార్థులకు వ్యాస రచన, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని ముఖ్యమంత్రి చెప్పారు. రాష్ట్రంలోని 7 వేల ఉన్నత పాఠశాలలు, 4 వేల జూనియర్ కాలేజీల్లో ఈ ప్రచారం నిర్వహించేలా ప్రణాళిక సిద్ధం చేశారు. అలాగే జీవిత బీమా, ఆరోగ్య బీమాలకు సంబంధించి జీరో జీఎస్టీ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఎలక్ట్రానిక్ వస్తువులకు సంబంధించి ధరలపై అవగాహన కల్పించేందుకు ఉత్పత్తిదారులు, డీలర్లతో జిల్లా, నియోజకవర్గ, మండలాల వారీగా 850కి పైగా చోట్ల కార్యక్రమాలు చేపట్టాలని ఈ భేటీలో నిర్ణయించారు. ఇ–కామర్స్ రంగానికి సంబంధించి గిగ్ వర్కర్లలో ద్విచక్ర ర్యాలీలు, స్వదేశీ ఉత్పత్తులపై ఎగ్జిబిషన్లు నిర్వహించనున్నారు. భవన నిర్మాణ రంగం, ఆతిథ్య రంగం, రవాణా, లాజిస్టిక్స్ పైనా జిల్లా, నియోజకవర్గాల్లో ఎగ్జిబిషన్లు, ర్యాలీలు చేపట్టేలా ప్రణాళిక చేపట్టారు. ఆటబొమ్మలు, క్రీడా పరికరాలు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి, ఆటో మొబైల్స్ ధరలకు సంబంధించి ప్రజల్లో అవగాహన కల్పిచేలా 200పైగా కార్యక్రమాలు చేపట్టనున్నారు.

జిల్లా స్థాయిలో దీపావళి సంబరాలు:

జీఎస్టీ 2.0 వల్ల కలుగుతున్న లబ్ధిపై ప్రజలకు వివరించేలా వినూత్న రీతిలో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనుంది. అక్టోబర్ 18వ తేదీతో క్షేత్ర స్థాయిలో ప్రచారాన్ని ముగించి 19వ తేదీన జిల్లా కేంద్రాల్లో షాపింగ్ ఫెస్టివల్, సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు. అదే రోజున జిల్లా కేంద్రాల్లో దీపావళి సంబరాలు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు.

# కాశ్మీర్, లద్దాఖ్‌లకు కేంద్రం ద్రోహం

శ్రీనగర్,సెప్టెంబర్29 జమ్ముకాశ్మీర్, లడఖ్ రాష్ట్ర హోదాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని కేంద్రాన్ని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మండిపడ్డారు. రాష్ట్ర హోదాను పునరుద్ధరించడంలో జాప్యం చేయడం ద్వారా అవిశ్వాసాన్ని పెంచడం ద్వారా జమ్ముకాశ్మీర్, లడఖ్ రెండింటికీ ద్రోహం చేసిందని అన్నారు.

కేంద్రం తన సొంత రోడ మ్యాప్‌ను అనుసరించడంలో విఫలమైందని, 'అసాధ్య మైన' హామీలతో రెండు రాష్ట్రాలను తప్పుపట్టించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. లడఖ్ కౌన్సిల్ ఎన్నికల సమయంలో లడఖ్‌ను ఆరవ షెడ్యూల్‌లో చేర్చుతామని హామీ ఇచ్చిందని అన్నారు. అయితే అది అసాధ్యం అని అందరికీ తెలుసు. ఒకవైపు చైనాతో, మరోవైపు పాకిస్తాన్‌తో సరిహద్దులను కలిగి ఉన్న ప్రాంతానికి గణనీమైన రక్షణ అవసరమని అన్నారు. ఎన్నికల కోసం తప్పుడు వాగ్దానాలు చేశారని మండిపడ్డారు.

లడఖ్ నేతల పట్ల, ముఖ్యంగా వాతావరణ కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ పట్ల కేంద్రం భిన్నమైన వైఖరి ప్రదర్శించడాన్ని కూడా విమర్శించారు. గతంలో ప్రధానిని పర్యావరణ యోధుడిగా కొనియాడారని, అటువంటి పెద్దమనిషికి అకస్మాత్తుగా ఈరోజు పాకిస్తాన్‌తో సంబంధాన్ని గుర్తించామని చెప్పారని ఇప్పటికిప్పుడు గుర్తించారని కేంద్రాన్ని నిలదీశారు.

# స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరాభవం తప్పదు

అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న వాతావరణం చూస్తే.. గల్లీ ఎన్నికైనా, ఢిల్లీ ఎన్నికైనా బీఆర్ఎస్‌కు అనుకూలమే అన్న పరిస్థితి కనిపిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ప్రజలకు తామిచ్చిన ఎన్నికల హామీలను మర్చిపోయారని కాంగ్రెస్ పార్టీ ఆడుకుంటుందని మండిపడ్డారు. ఆరు 'గ్యారెంటీల' పేరుతో కాంగ్రెస్ చేసిన గారడీని ప్రజలు ఇంకా మర్చిపోలేదని స్పష్టంచేశారు. సమాజంలోని రైతులు, మహిళలు, ఆటో డ్రైవర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువత, విద్యార్థులు, వివిధ సామాజిక వర్గాల వారు అందరికీ హామీలు ఇచ్చి, కాంగ్రెస్ ఘోరంగా మోసం చేసింది' అని కేటీఆర్ ఆరోపించారు. 'కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్యారెంటీ కార్డులతో చేసిన గారడీలను గుర్తుచేసేందుకు మేం 'బాకీ కార్డులను' తీసుకువచ్చామని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికి తీసుకుపోతే, అదే కాంగ్రెస్ పాలిట బ్రహ్మాస్త్రం అవుతుందన్నారు. హైదరాబాద్ నగరంలో ఒక్కటంటే ఒక్క ఫ్లైఓవర్ కూడా కట్టలేదని పేర్కొన్నారు. గత 22 నెలలుగా హైదరాబాద్ నగరంలో ఉన్న రోడ్లను కూడా ప్రభుత్వం నిర్వహించలేకపోతున్నది' అని మండిపడ్డారు. హైదరాబాద్ నగరానికి మన హయాంలో చేసిన అభివృద్ధిని చూసి, మరోసారి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మనకు ఓటువేసి గెలిపిస్తారన్న నమ్మకం ఉన్నది. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ సునామీలా విస్తరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ చెప్పిన అభయహస్తం భస్మాసుర హస్తమని తేలిపోయిందని తెలిపారు. ఆ మేరకు ప్రజల నుంచి స్పందన వస్తుంది. రాబోయే ఎన్నికల్లో కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలన్న స్పష్టమైన ఆలోచన ప్రజల్లో కనిపిస్తున్నది. ఇది రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల ప్రజల్లో ఉన్నది. కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టి, తిరిగి ప్రజల సంక్షేమ, అభివృద్ధి పాలన కోసం కేసీఆర్ సారథ్యంలో ప్రభుత్వం రావాలన్న ఆకాంక్ష బలంగా ఉన్నదని స్పష్టమవుతోంది' అని కేటీఆర్ చెప్పారు. కాంగ్రెస్ వచ్చిన తర్వాత ఎరువుల కోసం లైన్లలో నిలబడి కొట్లాడే పరిస్థితి వచ్చిందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రైతులు గ్రామాల్లో ఆగ్రహావేశాలతో ఉన్నారు. మహిళలకు ఇస్తామని చెప్పిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ చేసిన మోసంపై ఆగ్రహం వ్యక్తమవుతుందని వివరించారు

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper
మంగళవారం 30-9-2025

# సేవ దృక్పథంతో, నిరుపేద కుటుంబానికి అండగా 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన ఫౌండేషన్' చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

### వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (%ూ%) గ్రామానికి చెందిన...



రాయపర్తి 29 సెప్టెంబర్ (తరంగాలు)
భానోత్ అన్సీతా మరియు వారి తండ్రి భానోత్ బాలు నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హన్మకొండ గార్డియన్ హాస్పిటల్‌లి లో చికిత్స తీసుకుంటున్న సందర్భంగా, వారిని హాస్పిటల్ లో పరామర్శించి, %ూ==% ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం చేసిన...%ూ==% ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిపరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# మహిళా ఉపాధ్యాయులకు సద్దుల బతుకమ్మ రోజే ఎన్నికల శిక్షణ ఇవ్వడం ఏంటీ...

- **అధికారుల వింత ప్రవర్తన తో బతుకమ్మ ఆడలేక ఆవేదన చెందిన మహిళా ఉపాధ్యాయులు.**
- **ప్రభుత్వం బతుకమ్మ ఆడమని సెలవులిస్తే అధికారులు శిక్షణ ఇవ్వడం ఏంటి..?**
- **ఇది బతుకమ్మ పండుగ స్ఫూర్తికే విరుద్ధం**
- **ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యాన్ని సైతం లెక్కచేయని అధికారులు**
- **అధికారుల తీరు మారాలి.విచక్షణతో ఆలోచించాలి.**
- **తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ విమర్శ**

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి సెప్టెంబర్. 29,తరంగాలు:స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ప్రిసైడింగ్ అధికారులైన మహిళా ఉపాధ్యాయులకు సైతం సోమవారం సద్దుల బతుకమ్మ రోజే ఎన్నికల సోమవారంశిక్షణ ఇవ్వడాన్ని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ కేసముద్రం మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ ఖండించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని, మహిళలందరూ ఈ పండుగను ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారని ఆయన అన్నారు. ఈ పండుగ నేపథ్యంలోనే తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలకు సెలవులు ప్రకటించిందని ఈ క్రమంలోనే మహిళా ఉపాధ్యాయులు అందరూ తమ పుట్టింటికి వెళ్లి పండుగ సంబరాలు జరుపుకుంటున్న సందర్భంలోనే అధికారులు ఉన్నఫలంగా ఎన్నికల శిక్షణ నిర్వహించడం ఏంటి..? అని విమర్శించారు. మహిళా ఉపాధ్యాయులను బతుకమ్మ ఆడనీయకుం డా వారిని మనోవేదనకు గురిచేయడం సమంజసం కాదని, ఇది బతుకమ్మ పండుగ స్ఫూర్తికే విరుద్ధమనిఅన్నారు.సోమవారం తప్ప అధికారులకు వేరే రోజు ఏది అనుకూలంగా కనిపి ంచలేదా..? అని ప్రశ్నించారు.దేవుడు వరమి చ్చినా పూజారి వరమియ్యనట్లు " ఉంది అధికారుల ప్రవర్తన అని ఎద్దేవా చేశారు .అధికారులు విచక్షణతో ఆలోచించి ఉంటే బాగుండేదని, కనీసం ఉపాధ్యాయ సంఘాల ప్రాతినిధ్యాన్ని పరిగణలోకి తీసుకున్నా ఈ శిక్షణ కార్యక్రమం తేదీ మారేదని, మహిళా ఉపాధ్యాయులు నష్టపోయే వారు కాదని, వారు మనోవేదనకు



గురయ్యే వారు కాదని ఆయన ఆవేదన వ్యక్తం వారు. సంబంధిత అధికారులు భవిష్యత్తులోనైనా ఇలాంటి తప్పిదాలు చేయకుండా ఉండాలని అర్థవంతమైన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్రూప్ వన్ ఫలితాలలో విజయం సాధించిన ఉపాధ్యాయునికి ఘన సన్మానం



కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి,సెప్టెంబర్.29, తరంగాలు:
ఈ మధ్య విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో విజయం సాధించిన మహమూద్ పట్నం గ్రామానికి చెందిన గూడెల్లి విష్ణు తండ్రి ముత్తయ్య, విజయాన్ని ఊరి పెద్దలందరూ తమ విజయం గా భావించుకుని ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాట్లాడుతూ మందు తరం పిల్లలందరూ ఈ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఇంకా మరిన్ని విజయాలు ఊరికి చేకూర్చాలని, గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిట్టగడుపుల యాకూబ్, మాజీ ఎంపిటిసి ముంజాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మూడవత్ శంకర్, మాజీ ఉప సర్పంచ్ కాసోజు రాజన్న, సిలువేరు లింగయ్య, సిలువేరు రవీందర్, బద్దల తిరుపతి, ఏశబోయిన శ్రీనివాస్, తొగరి నవీన్, పిట్టల విజేందర్, పోలు శ్రీనివాస్, కాసోజు యాకంతా చారి, మాట్రాజు సోమన్న, పిట్టల ఉపేందర్, ఏషబోయిన సంపత్, శతకోటి నాగేష్, రామారావు శ్రీహరి, మందుల వెంకన్న, కాంభోజ యాకయ్య, మందుల ముత్తయ్య, పోలు వెంకన్న, పెరిమాండ్ల అనంతరావు , పెరిమాండ్ల జానకిరామ్ ,పాశం అశోక్, పోలేపాక కమలాకర్,దేశ బోయిన అనిల్, కాసోజు విజయ్, కురుమెళ్ళ భార్గవ్, ఏశబోయిన ఉమేష్ ,మేడిద నవీన్, మహంకాళి రాజశేఖర్, మిట్టగడుపుల అజయ్ పార్థు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత,ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం జిల్లా బ్యూరో/సెప్టెంబర్ 29(తరంగాలు)
ఖమ్మం : స్థానిక సంస్థల ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి.శ్రీజ,పి.శ్రీనివాస రెడ్డి లతో కలిసి అధికారులతో గ్రీవెన్స్ అనంతరం సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ...స్థానిక సంస్థలు,పంచాయతీ ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమీషన్ షెడ్యూల్ విడుదల చేసినట్లు తెలిపారు.ప్రతి శాఖ ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో పనిచేసి ప్రశాంతంగా స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సహకారం అందించాలని అన్నారు.ఎంపిటిసి,జెడ్పిటిసి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో మండల ప్రత్యేక అధికారులు కీలకపాత్ర పోషించాలని అన్నారు.మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను తూ.చ.తప్పకుండా పాటించాలన్నారు.వానాకాలం ధాన్యం కొనుగోలుకు పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలని,గతంలో వచ్చిన ఇబ్బందులు పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పెండింగ్ సిఎంఆర్ రైస్ డెలివరీ గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పత్తి కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర అందేలా చూడాలని అన్నారు.కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని అన్నారు.క్రాప్ బుకింగ్ 50 శాతం మాత్రమే జరిగిందని,వ్యవసాయ విస్తరణ అధికారి తన పరిధిలో సాగు అవుతున్న పంట విస్తీర్ణం వివరాలు సేకరించి అక్టోబర్ 5 లోపు క్రాప్ బుకింగ్ పూర్తి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ.పద్మశ్రీ,జెడ్పీ సిఈఓ దీక్షా రైనా,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి పట్టణంలో 200 మంది చిన్నారుల అక్షరబ్యాసం

**కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్**





ఖమ్మం జిల్లా బ్యూరో/సెప్టెంబర్ 29(తరంగాలు) ఖమ్మం : సత్తుపల్లి:
రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్,దసరా నవరాత్రులు సందర్భంగా సోమవారం అమ్మ వారి స్వరస్వతి అవతారం మూల నక్షత్రం సందర్భంగా సత్తుపల్లి పట్టణం లో గల సరస్వతి అమ్మ వారి గుడి సన్నిధిలో సుమారు 200 మంది చిన్నారులకు వెద మంత్రాలతో అక్షరబ్యాసం పూజా కార్యక్రమం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్,మట్టా దయానంద్ వ్యక్తి గత సహాయకుడు బత్తుల భరత్ కుమార్ కుమారుడు,ఎమ్మెల్యే డ్రైవర్ వంగల ప్రకాష్ గౌడ్ కుమారుడు,సత్తుపల్లి మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మిశెట్టి గణేష్ కుమారుడు అక్షరబ్యాసం ఈరోజు సరస్వతి మాత గుడి లో జరగ్గ చిన్నారులను ఆశీర్వదించిన,పలక,బలపం తో అక్షరాలు రాయించి,ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలా రాణి,సీనియర్ నాయకులు కమల్ పాషా,సత్తుపల్లి పట్టణ, ండలం కాంగ్రెస్ నాయకులు, మహిళా,యూత్,ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల రిజర్వేషన్లలో లంబాడీలకు తీరని అన్యాయం

### లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్

నర్సంపేట,సెప్టెంబర్ 29, తరంగాలు: స్థానిక సంస్థల రిజర్వేషన్లలో లంబాడీలకు తీరని అన్యాయం జరిగిందని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తేజావత్ వాసు నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ...లంబాడీలు రాజకీయంగా,విద్యా ఉద్యోగ వైద్య పరంగా ఎదగాలంటే రిజర్వేషన్లు చాలా అవసరం అని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ ప్రక్రియ జరగలేదు. అందువలన గ్రామపంచాయతీలలో తండా పంచాయతీలలో ఎంపీటీసీ, జెడ్పిటిసి లలో ఘోరమైన అవమానం జరిగింది. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలి తప్ప రొటేషన్ పద్ధతిలో చేయడం వలన మాకు అన్యాయం జరిగింది. భారత రాజ్యాంగంలో ఐదు,ఆరు షెడ్యూల్లో క్లియర్ గా డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ సూచించాడు దాని ప్రకారం రాజకీయాలలో రిజర్వేషన్ ప్రక్రియ గిరిజనులకు విరుద్ధంగా కనపడతా ఉంది. అందుకని ఈ రాష్ట్రంలో ఏ ఎన్నికల్లో నిర్వహించిన జనాభా ప్రాతిపదికన మాత్రమే నిర్వహించాలని ఎలక్షన్ కమిషన్ డిమాండ్ చేస్తున్నారు. ఈసారి గిరిజనులు లంబాడీలు అనుకున్న ప్రకారం స్థానిక సంస్థలలో రిజర్వేషన్ అమలు కాకపోవడం రాజకీయంగా బలమైన దెబ్బ తగిలిందని భావిస్తున్నారు.

అందుకే స్థానిక సంస్థల ఎన్నికలలో లంబాడి రాజకీయ ఆశాభహులు అన్ని స్థానాలలో పోటీ చేయాలని రాజకీయంగా ముందుకు పోవాలని ధైర్యంగా ఎన్నికలలో పాల్గొనాలని లంబడి సమాజానికి పిలుపునిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో భూక్యా జగన్ నాయక్,గుగులోతు బాలు నాయక్,గుగులోతు కిషన్ నాయక్,గుగులోతు సుమన్ నాయక్, దారావత్ సుభాష్ నాయక్,దారావత్ భోజ్య



నాయక్,బోడ హట్య నాయక్ పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు.





పాలేరు ఆర్సీ,29సెప్టెంబర్ ( తరంగాలు)
పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండల జూపేడ గ్రామంలో తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలు రంగు రంగుల పూలతో సద్దుల బతుకమ్మలను అందంగా పేర్చి గ్రామ చౌరస్తాలో చేరి జాజిరీతో పాటలు పాడుతూ, సాంప్రదాయ నృత్యాలతో వేడుకలను కట్టిపడేశారు. రాష్ట్ర సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఈ పండుగలో చిన్నా %-% పెద్దా తేడా లేకుండా మహిళలు, బాలికలు, వృద్ధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి హాజరై బతుకమ్మను పేర్చిన మహిళలను అభినందించారు. బతుకమ్మ పూల వనమాలల అందాన్ని కీర్తిస్తూ, తెలంగాణ సంస్కృతి వైభవాన్ని గుర్తు చేస్తూ ప్రసంగించారు. గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను మరింత ప్రాశస్త్యంగా మార్చారు.సద్దుల బతుకమ్మ సందర్భంలో మహిళలు ఇంటి వద్ద ప్రత్యేక వంటకాలు సిద్ధం చేసి పరస్పరం పంచుకోవడం, పూలను సమర్పించి. ఆరోగ్య సుఖసమృద్ధుల కోసం ప్రార్థనలు చేయడం. ఆకర్షణగా నిలిచింది. పండుగ ముగింపు సందర్భంగా బతుకమ్మలను సమీప చెరువులో నిమజ్జనం చేసి సంప్రదాయ పద్ధతిలో కార్యక్రమం విజయవంతంగా ముగించారు. ఈ కార్యక్రమంలో వనవాసం జ్యోతి, తిప్పారెడ్డి స్వాతి, ఇందుర్తి వెంకటలక్ష్మి, బుల్లి, కొండ రేణుక ,సునీత, ఝాన్సీ, మంగతాయమ్మ, మాధవి, చంద్రకళ, ఇదబోయిన ఆదిమ్మ, విజయ, తదితరులు పాల్గొన్నారు..

## బి ఆర్ ఎస్ నాయకులు బకాయిల పత్రం విడుదల చేయడాన్ని తీవ్ర ఖండన.

### రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు.



పాలేరు ఆర్సీ,29సెప్టెంబర్ ( తరంగాలు )
బి.ఆర్.ఎస్ నాయకుల బకాయిల పత్రం విడుదల చేయడాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తీవ్రంగా ఖండించారు.. కేటీఆర్ గతం మరిచి మాట్లాడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.పది సంవత్సరాల బి ఆర్ ఎస్ పార్టీ పాలనలో చేసిన వాగ్దానాలు ఎన్ని నెరవేర్చారని ఆయన ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలను ఎన్ని పరిష్కరించారో ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు..దళితులకు మూడెకరాల భూమి,డబుల్ బెడ్ రూం ఇళ్ళు,ప్రతి ఇంటికి ఉద్యోగం, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన నాయకులు అన్ని వర్గాల వారిని మోసం చేసిన వారికి 21 వేల కోట్ల రైతు రుణమాఫీ,సన్న ధాన్యానికి 500 రూపాయల బోనస్,ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత ప్రయాణం,సన్నబియ్యం,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్ళు,నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంని విమర్శించే నైతిక హక్కు. బి ఆర్ ఎస్ నాయకుల కు లేదన్నారు.ఇందిరమ్మ పాలనలో రేవంత్ రెడ్డి,భట్టి విక్రమార్క నాయకత్వం లో చేస్తున్న అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. గత పదేళ్ల పాలనలో ప్రజలకు లక్షల కోట్ల రూపాయలు బకాయిలు పద్దారని ఆయన ఆరోపించారు.ఇలాంటి చౌక బారు విమర్శలు ప్రజల్లోకి తీసుకుపోయిన ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని ఆయన అన్నారు.రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి ని,సంక్షేమం గమనిస్తున్నారని బి ఆర్ ఎస్ నాయకులు చేసే అసత్య ప్రచారాలు ప్రజలు నమ్మే పరిస్థితి లేదని రాయల నాగేశ్వరరావు తెలిపారు...

# ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఖచ్చితంగా పాటించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



నల్గొండ ఆర్సి సెప్టెంబర్ 29,తరంగాలు :రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపం చాయతీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించినందున తక్షణమే ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చిందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వచ్చినందున ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా పాటించాలని ఆమె అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆమె జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని దృష్టిలో ఉంచుకొని కొత్తగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు మంజూరు చేయడం, శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయడం, గ్రౌండింగ్ వంటివి చేయకూడదని తెలిపారు . ఎన్నికల సందర్భంగా ఏర్పాటుచేసిన ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి బృందాలు పక్కగా పని చేయాలని అన్నారు. అధికారులు, సిబ్బంది ప్రజాప్రతినిధులతో ఎలాంటి సమావేశాలు, అధికారిక కార్యక్రమాలు, సమీక్షలు నిర్వహించ కూడదని, వారితో సమావేశాలలో పాల్గొనకూడదని చెప్పారు. ఇది వరకే ప్రారంభించిన ప్రభుత్వ పథకాలు, అమలవుతున్న పథకాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. జిల్లా అంతటా గ్రామపంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉంటుందని చెప్పారు. ప్రత్యేకించి ముఖ్య మైన తాగునీరు, వైద్యం వంటి అత్యవసర పనులు కొనసాగుతాయని చెప్పారు. గ్రామపం చాయతీ ఎన్నికలు, ఎంపిటిసి ,జడ్పిటిసి ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయి వరకు అధికారులు అందరూ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలపై పూర్తిగా స్పష్టత కలిగి ఉండాలని ఆదేశించారు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చినందున జిల్లా వ్యాప్తంగా ఎక్కడ రాజకీయ పార్టీలకు సంబంధించిన ,ప్రభుత్వ పథకాలకు సంబంధించిన హెూయా ర్డింగులు, కటౌట్లు ,పోస్టర్లు, బ్యానర్లు ఉండకూడదని ఆమె స్పష్టం చేశారు.గ్రామపంచాయతీ ,ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న దృష్ట్యా వచ్చే సోమ వారం నుండి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నవంబర్ 11 వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని, అప్పటివరకు ప్రజావాణి



కార్యక్రమం జరగదని, అందువలన జిల్లా ప్రజలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, వినతులను సమర్పించేందుకు సోమవారం జిల్లా కేంద్రానికి రావద్దని ఆమె విజ్ఞప్తి చేశారు.
ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓలు అశోక్ రెడ్డి, రమణారెడ్డి, శ్రీదేవి, గృహ నిర్మాణ శాఖ పీడి రాజ్ కుమార్, జిల్లా అధికారులు ఉన్నారు.

# సర్దార్ పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకోవాలి

- బహుజనులు రాజ్యాధికారంలోకి రావాలి
- గ్రామ గ్రామన,వాడ వాడలో పాపన్న గౌడ్ విగ్రహాలను నెలకొల్పాలి
- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న
- గోపా వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాండ్ల మధుసూదన్ గౌడ్

హన్మకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 29,తరంగాలు: సర్దార్ పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని, బహుజనులు రాజ్యాధికారంలోకి రావాలని
గోపా వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాండ్ల మధుసూదన్ గౌడ్ అన్నారు.హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ భవనం వద్ద బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కాంస్య విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో



చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో గోపా వ్యవస్థాపక అధ్యక్షుడు పెరుమాండ్ల మధుసూదన్ గౌడ్ ముఖ్యఅ తిథిగా హాజరై మాట్లాడుతూ 350 సం. క్రితమే మొగలాయి చక్రవర్తులు చేస్తున్న అరాచకాలను చూసి చలించిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వారిని ఎదుర్కొనుటకు తన చుట్టూ ఉన్న బహుజన కులాలను చేరదీసి వారికి యుద్ధ మెలుకువలు నేర్పి మొగులాయి చక్రవర్తుల పైన మీద దండయాత్ర చేసి వారి కోటాలను కొల్లగొట్టి బహుజన రాజ్యాన్ని స్థాపించిన గొప్ప బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. అంత గొప్ప వీరుడు పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతి గ్రామంలో గౌడ కులస్తులు ప్రతిష్టించాలని, పాపన్న ను స్ఫూర్తిగా తీసుకొని బహుజనులు రాజకీయాల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో గోపా వరంగల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బైరి లక్ష్మీనారాయణ గౌడ్, గోపా హనుమకొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చిర్ర రాజు గౌడ్, గోపా గ్రేటర్ జిల్లా అధ్యక్షులు పులి శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ పోశాల పద్మ - స్వామి గౌడ్, వరంగల్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు తీగల జీవన్ గౌడ్, సీనియర్ జర్నలిస్ట్ పెరుమాండ్ల వెంకటేశ్వర గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు బోనగాని యాదగిరి గౌడ్, వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, బత్తిని రమేష్ గౌడ్, అంబలా సూర్య నారాయణ గౌడ్, జనగాం శ్రీనివాస్ గౌడ్, తాళ్లపెల్లి సురేష్ గౌడ్, డా. బొమ్మెర కుమార్ గౌడ్, మార్క రవి గౌడ్, జులూరి రంజిత్ గౌడ్, గట్టు నరేష్ గౌడ్, కునూరు రంజిత్ గౌడ్, బండారి జనార్దన్ గౌడ్, మాచర్ల శరత్ గౌడ్, ఆనంతుల రమేష్ గౌడ్, శ్రీపతి గోపి గౌడ్, తాబేటీ వెంకన్న గౌడ్, జనగాం వెంకటేశ్వర్లు గౌడ్, గౌని సాంబయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, పులి మోహన్ గౌడ్, బొమ్మగాని ఆదర్శ్ గౌడ్, శ్రీపతి రమేష్ గౌడ్ పెరుమాండ్ల అనిల్, తీగల లక్ష్మణ్ గౌడ్, పంజల జ్ఞానేశ్వర్, చిర్ర సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

జఫర్గడ్ ప్రతినిధి,సెప్టెంబర్ 29, (తరంగాలు): బతుకమ్మ వేడుకల్లో చివరి రోజున సద్దుల బతుకమ్మ పెద్ద బతుకమ్మ'గా గౌరమ్మను ఆరాధిస్తారు. ఈ ఏడాది ఆశ్వయుజ శుద్ధ అష్టమి (దుర్గాష్టమి) తిథి సోమ, మంగళవారాల్లో ఉండడడంతో కొన్ని ప్రాంతాల్లో సోమవారం సద్దుల బతుకమ్మను నిర్వహించారు. మహిళలు ఈ సద్దుల బతుకమ్మ ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి, ఉప్పుగల్ గ్రామంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద పళ్ళెంలో గుమ్మడి ఆకులు, రంగులు అద్దిన గునుగు పూలు, తంగేడు, ఇతర రంగురంగుల పూలతో బతుకమ్మను పేరుస్తారు.
సద్దులను నైవేద్యం పెట్టి, పూజలు చేస్తారు. అనంతరం రాత్రి వరకూ ఆటపాటలతో అమ్మవారిని కొలిచి, బతుకమ్మలను నిమజ్జనం చేస్తారు.పూల ండుగతో టేకులపల్లి కళకళలాడుతోంది. మండలంలో ఎక్కడ విన్న బతుకమ్మ పాటలే. తీరొక్క పువ్వులతో పేర్చే బతుకమ్మ సంబురాలతో మండలంలో సందడి నెలకొంది. తొమ్మిది రోజులు జరిగే బతుకమ్మ పండుగలో రోజుకో ప్రత్యేకత ఉంటుంది. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పట్టుకొమ్మ గా నిలిచే బతకమ్మ పండుగలో చివరి ఘట్టమైన సద్దుల బతుకమ్మ నేడు. చివరిరోజు సద్దుల బతుకమ్మసందడి అంతా ఆ రోజే కనిపిస్తుంది.ఊరూ వాడలు పూలవనాలుగా మారాయి. వాడవాడలా పూలపండుగ సంబరాలు జరుగుతున్నాయి. పెత్రామాస నుంచి





దుర్గాష్టమి వరకు తీరొక్క పూలతో బతుకమ్మను పేరుస్తూ.. మహిళలు ఆడుతారు. బతుకమ్మ వేడుకల్లో ప్రతి రోజూ.. ఓ ప్రత్యేకత. రోజుకో ప్రత్యేకమైన నైవేద్యాన్ని గౌరమ్మ తల్లికి సమర్పిస్తారు.
తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మ అంటే.. ఇక ఆ సందడే వేరు. బతుకమ్మ పండుగలో భాగంగా చివరి రోజైన సద్దుల బతుకమ్మతో పండుగ ముగియనుంది. 9వ రోజు సద్దుల బతుకమ్మను నిర్వహించే మహిళలు



9 అంతరాలుగా బతుకమ్మను పేర్చనున్నారు. తంగేడు, గునుగు, కట్ల, బంతి, చామంతి, సీతజడలు వంటి పూలతో రోడ్లు పూలవనంలా మారాయి.సద్దుల బతుకమ్మకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఏర్పాట్లను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళా మణులు ఆనందోత్సవాలతో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమం గ్రామస్తులు, మహిళా మణులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యకు పాల్పడిన ఆర్మీ. రవి .

**తిరుమలాయపాలెం మండల బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు, సోషల్ మీడియా అధ్యక్షులు ఆర్మీ రవి ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ.. ఎంపీ గాయత్రి రవి, ఎమ్మెల్సీ తాత మధుసూధన్ , మాజీ మంత్రి సత్యవతి రాథోడ్. వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, .**







పాలేరు ఆర్సీ 29 సెప్టెంబర్ (తరంగాలు).
ఆత్మహత్యకు పాల్పడి ప్రభుత్వ ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్న ఆర్మీ రవి ని పరామర్శించిన : ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ,ఎమ్మెల్సీ తాత మధుసూదన్. మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకట వీరయ్య ,బాణోత్ చంద్రావతి ,కాంగ్రెస్ నాయకులు, పోలీసుల వేధింపులు తట్టుకోలేక తిరుమలాయపాలెం మండలం సుద్ధవాగు తండాకి చెందిన ఆర్మీ రవి ఈరోజు ఆత్మహత్యకు పాల్పడి ప్రభుత్వ ఆసుపత్రిల్లో చికిత్స పొందుతున్న సంఘటన తెలిసిన వెంటనే ,పాలేరు మాజీ ఎమ్మెల్యే శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి .ఆర్మీ రవి ఆరోగ్య పరిస్థితి గురుంచి వైద్యులతో ఫోన్ లో మాట్లాడి తెలుసుకోగా, అత్యవసర చికిత్స అవసరం అన్ని తెలియజేసిన వైద్యులు,వెంటనే ప్రత్యేక చొరవ తీసుకొని ప్రశాంతి హాస్పిటల్లో జాయిన్ చేయించారు.అనంతరం హైదరాబాద్ నుంచి హుటాహుటిన బయల్దేరారు.ప్రశాంతి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఆర్మీ రవి ని పరామర్శించిన వారి ఆరోగ్య పరిస్థితి గురుంచి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 10వేలు ఆర్థిక సహాయం



రాయపర్తి, సెప్టెంబర్ 29,తరంగాలు : ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి బాధితుడికి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం జయరాం తండా (ఎస్) గ్రామానికి చెందినబానోత్ అన్సీతా,బానోత్ బాలు నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి,హన్మకొండ గార్డియన్ హాస్పిటల్ లో చికిత్స తీసుకుంటున్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు చేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి వారిని హాస్పిటల్ లో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ ముఖ్య నాయకులు కర్ర రవీందర్ రెడ్డి,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్థానిక మాజీ సర్పంచ్ బానోత్ రవి, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న టీజీ క్యాబ్ చైర్మన్ మార్నేని



వర్ధన్నపేట ప్రతినిధి, సెప్టెంబర్ 29,తరంగాలు : ఐనవోలు మండల కేంద్రంలో నిర్వహించిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంకు చైర్మన్ మార్నేని రవీందర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.
ఈ సందర్భంగా తెలంగాణ సంస్కృతి, ఆచార వ్యవహారాలను ఈ పూల పండుగ ప్రతిబింబిస్తుందని తెలిపారు..అనంతరం బతుకమ్మలను ఎంతో అందంగా అలంకరణ చేసిన మహిళలకు చైర్మన్ మార్నేని చేతుల మీదుగా నగదు బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ప్రజా ప్రతినిదులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 11న జరిగే జిల్లా  జయప్రదం చేయండి.

## మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ .

**- తోట రామాంజనేయులు**

**- మహాసభల కరపత్రాల ఆవిష్కరణ.**



పాలేరు ఆర్సీ,29 సెప్టెంబర్ ( తరంగాలు) : తల్లాడ మండల కేంద్రంలో అక్టోబర్ 11న జరగబోయే తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఖమ్మం జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలో మహాసభల కరపత్రాలను కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక్కొక్క కార్మికుడికి 18 నెలల వేతనం రూ.2 వేల రూపాయల చొప్పున రూ.36000 వేల రూపాయలు కోత పెట్టి, ఇచ్చే వేతనాలు, బిల్లులు 10 నెలలు, 12 నెలలు పెండింగ్ పెట్టి వంట కార్మికులను అప్పుల పాలు చేస్తూ వారి శ్రమను దోచుకుంటున్నా రన్నారు. కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే నెలకు 10 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించింది. అధికారంలోకి వచ్చి 20 నెలలు అయింది. అయినా వారి వేతనాలు పెంచకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. కార్మికులకు ఈ.యస్.ఐ, పీ.యఫ్. ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలన్నారు. వారికి ఉద్యోగ భద్రత కల్పించి, పిల్లలకు ఇచ్చే మెనూ పెంచాలని కోరారు. ఒక్కక్క విద్యార్థికి కనీసం రూ.25లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు నిత్యావసర సరుకులు వంట గ్యాస్, ప్రభుత్వమే సరఫరా చేయాలి. కార్మికులకు మెరుగైన సౌకర్యాల కోసం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు పోరాటాలు నిర్వహించడం జరుగుతుందని, భవిష్యత్తు లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లాలో బలమైన పోరాటాలు నిర్వహించేందుకు భవిష్యత్ పోరాటాలే లక్ష్యంగా ఈ మహాసభలు జరుగుతున్నాయి అని అన్నారు. ఈ మహాసభలకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు హాజరవుతారని, ఈ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ రావి శివరామకృష్ణ, ఉపాధ్యక్షులు నిమ్మటూరి రామకృష్ణ, సహాయ కార్యదర్శి గుండెపొంగు మల్లేష్, సీపీఐ మండల కార్యదర్శి నరసింహ, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ కూసుమంచి మండలం అధ్యక్ష, కార్యదర్శులు నెల్లూరు కోటమ్మ, మండవ కృష్ణ కుమారి, నాయకులు లావణ్య, నందిని తదితరులు పాల్గొన్నారు.

# మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎన్నికలు

**- కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 42శాతం బీసీ రిజర్వేషన్లతో నే ఎన్నికలు**

**- అభ్యర్థుల ఎంపికలో పారదర్శకతకు మండలాల వారీగా కమిటీలు**

**- గ్రామాలన్నింటికి చేరిన సంక్షేమ పథకాలు... అభ్యర్థులకు బలమవుతాయి**



పాలేరు ఆర్సీ,29 సెప్టెంబర్ (తరంగాలు).
కూసుమంచి: మొదటి విడతలోనే పాలేరు నియోజకవర్గంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం ఆయా గ్రామాల్లోని ప్రతీ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కార్యకర్త కృషి చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మండలాల వారీగా సోమవారం ఆయన పార్టీ పరిస్థితులను సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ....ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల జీఓ జారీ చేసి ఎన్నికలకు సిద్ధమైంది. ఆ జాబితా ప్రకారమే ఎన్నికలు జరుగుతాయి. ఇప్పటికే ఏ గ్రామంలో ఏ రిజర్వేషన్ అనే జాబితా వెలువడింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన జీఓను కొందరు హైకోర్టులో సవాలు చేశారు. అక్టోబర్ 8న హైకోర్టు తీర్పు వెలువడనుంది. ఆ తీర్పును స్వాగతిస్తూ... కోర్టు తీర్పుకు అనుగుణంగా ఎన్నికలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.
గడిచిన 21 నెలల కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించిందని మంత్రి గుర్తు చేశారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, మౌలిక వసతులు ఇలా గ్రామాలన్నింటికీ చేరాయని వివరించారు. “ఈ పథకాలు అభ్యర్థుల విజయానికి ప్రధాన బలం అవుతాయి” అని అన్నారు.
గ్రామాల్లో విభేదాలు ఉన్నా వాటిని చర్చల ద్వారా పరిష్కరించి ఐక్యతతో ముందుకు సాగాలని ఆయన సూచించారు. అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత కోసం ప్రతి మండలానికి తొమ్మిది మంది సభ్యులతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ఒకే గ్రామం నుండి అనేక మంది ఆశావహులు ఉన్నప్పుడు గెలుపు అవకాశాలు, పార్టీపై విధేయతను పరిగణనలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తామని తెలిపారు. రిజర్వేషన్ల కారణంగా పోటీకి దూరమైన వారికి వేరే అవకాశాలు కల్పిస్తాం అని హామీ ఇచ్చారు. పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవు” అని మంత్రి పొంగులేటి హెచ్చరించారు.

# దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**







రాయపర్తి, సెప్టెంబర్ 29,తరంగాలు:దుర్గామాత ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆకాంక్షించారు.దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాయపర్తి మండల కేంద్రం తోపాటు కొత్తూరు, పెరికెడు, తిర్మలయాపల్లి గ్రామాలలో నెల కొల్పిన దుర్గామాత మండపాల వద్ద ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్సార్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాలలోని ఉత్సవ కమిటీ సభ్యులకు విరాళం అందజేదశారు.అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్బంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవీ శరన్నవరాత్రులను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం సంతోషకరమన్నారు. లోక శాంతి కోసం దేవి శరన్నవరాత్రులలో తొమ్మిది రోజులు తొమ్మిది రూపాలుగా అమ్మను పూజించి ఆరాధిస్తారని తెలిపారు. అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో పరిఢవిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్,మండల పార్టీ ముఖ్య నాయకులు లేతకుల రంగా రెడ్డి మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గుగులోత్ జాజు నాయక్,ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల మధుకర్ రెడ్డి, గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, కోలా సంపత్ మండల పార్టీ నాయకులు ఐత రామ్ చందర్, ఎండీ అక్బర్, ఐత కుమార్, సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, పోగులకొండ వేణు, ఉబ్బని సింహాద్రి, పెద్దోగోని జీవన్, ఉబ్బని మధు, రమాకాంత్స్థానిక నాయకులు, పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సంపాదకీయం

# ఆపరేషన్ ఆసియా కప్ అదరహో !

ఆపరేషన్ సిందూర్ అంత ఆనందం..ఆసియాకప్‌లో భారత్ విజయఢంకా మోగించడంతో దేశంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ప్రధాన పట్టణాలు మొదలుకుని ప ల్లెల వరకు ప్రజలంతా ముఖ్యంగా క్రికెట్ అభిమానులు టీవీలకు అతుక్కుపోయి కూర్చున్నారు. చాలాకాలం తరవాత పాక్‌తో క్రికెట్ ఆడడంతో ప్రజల్లో ఎక్కడ లేని ఉత్సాహం నెలకొంది. ఆపరేషన్ సిందూర్ సమయంలోనూ పాక్‌పై దాడులు జరుగుతుంటే సైతం ప్రజలు టీవీలకు అతుక్కుపోయారు. ఎప్పటికప్పుడువిశేషాలు తెలుసుకున్నారు. మన సైనికలు పోరాటాన్ని గురించి తెలుసుకున్నారు. విమానదాడులు జరుగుతుంటే ఆనందించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలపై దాడులను ఆనందించారు. ఇప్పుడు మళ్లీ క్రికెట్‌లో పాక్ ప్రత్యర్థి కావడంతో అంతే ఆనందంతో మునిగిపోయారు. బ్యాటింగ్, బౌలింగ్ అంతటా మానవాళ్లు ఆధిపత్యం ప్రదర్శించడాన్ని ఎంజయ్ చేశారు. పాకిస్థాన్‌పై అదిరే విజయం సాధించి భారత్ ఆసియా కప్ విజేతగా నిలిచింది. ఉత్కంఠగా సాగిన ÷నైల్ పోరులో దాయాది జట్టుపై టీమ్‌ఇండియా 5 వికెట్ల తేడాతో నెగ్గింది. తొలుత బౌలర్లు విజృంభించడంతో పాక్ 19.1 ఓవర్లలో 146 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మ్యాచ్‌లో భారత ఆటగాళ్లు తమదైన శైలిలో విజృంభించి పాక్‌కు చెమటలు పట్టించారు. ఈ క్రమంలో టీమ్‌ఇండియా ఆసియాకప్ 2025 విజేతగా నిలిచింది. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మన చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఆత్మవిశ్వాసమే బ్రహ్మాస్త్రంగా చేసుకొన్న భారత క్రికెటర్లు కఠిన పరిస్థితుల్లోను పాక్‌ను సులభంగా ఓడించారు. మ్యాచ్ ప్రారంభంలో ప్రత్యర్థి ఓపెనర్ల దూకుడును మన బౌలర్లు చూసినప్పటికీ.. ఎటువంటి ఆందోళన లేకుండా ఏకాగ్రతతో వారిని కుప్పకూల్చారు. బ్యాటింగ్ సమయంలో క్రికెటర్లు మన టాప్ బ్యాటర్లు త్వరగా ఔటవడాన్ని చూశారు. అయినా ఏమాత్రం వెనకడుగు వేయకుండా తమ ఉక్కు సంకల్పంతో ప్రశాంతంగా, ఓపిగ్గా లక్ష్య ఛేదన పూర్తి చేశారు. పాకిస్థాన్‌ను ఫైనల్‌లో చిత్తు చేసిన టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంతో దేశం మొత్తం సంబరాల్లో మునిగిపోయింది. టాస్ గెలిచిన భారత జట్టు మొదట బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ జట్టు 19.1 ఓవర్లలో 146 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత్ 19.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 150 పరుగులు చేసింది. ఇలా ఓవరాల్‌గా తొమ్మిదోసారి ఆసియాకప్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. ఏడుసార్లు వన్డే ఫార్మాట్లో, రెండుసార్లు టీ20 ఫార్మాట్లో ఈ టోర్నీలో విజయం సాధించి చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో పలువురు ప్రముఖులు, మాజీలు టీమ్‌ఇండియాకు సోషల్ మీడియా వేదికగా తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అదే సమయంలో రాత్రి అంతటా బాణాసంచా కాల్చి ఎంజాయ్ చేశారు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ సౌరభ్ గంగూలీ 'ఎక్స్' వేదికగా భారతజట్టును అభినందించాడు. 'వెల్ డన్ ఇండియా. ఒత్తిడిలో భారత జట్టు మొదట బంతితో తర్వాత బ్యాట్‌తో రాణించింది. భారత యువ క్రికెటర్లు అద్భుతం' అని అన్నాడు. టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌కు సంబంధించి మూడు పోస్ట్‌లు పెట్టాడు. 'వరుణ్ చక్రవర్తి, కుల్‌దీప్ యాదవ్, అక్షర్ పటేల్‌లు మ్యాచ్ విన్నర్లు. వీరు మిడిల్ ఓవర్లలో చక్కగా బౌలింగ్ చేశారు' 'పాకిస్థాన్ తన ఎనిమిది వికెట్లను భారత స్పిన్నర్లకు సమర్పించుకుంది' 'తిలక్ వర్మలో చాలా నైపుణ్యముంది. అతడి టెక్నిక్ బాగుంది. అతడు క్రీజులో చివరివరకు ఉండి.. ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమ్ ఇండియా నెగ్గేలా చేశాడు. అతడు చాలా మెరుగయ్యాడు. నిలకడగా కూడా రాణించాడు. ఆసియా కప్ 2025ను టీమ్‌ఇండియా కైవసం చేసుకోవడంపై బీసీసీ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా స్పందించారు. 'ఆసియాలో ఓటమి ఎరుగని విజేత. పాకిస్థాన్‌పై 3-0తో గెలిచిన టీమ్‌ఇండియాకు అభినందనలు వెల్లువెత్తాయి. తిలక్‌వర్మ, కుల్‌దీప్ ఒత్తిడిలోనూ అద్భుతంగా రాణించారు.భారత జట్టు విజయంపై ఐసీసీ ఛైర్మన్ జైషా ఎక్స్‌లో తన స్పందనను తెలిపారు. 'ఆసియా కప్ 2025ను గెలుచుకున్న టీమ్‌ఇండియాకు అభినందనలు. ఇండియన్ క్రికెట్‌లో ఇది గర్వించదగ్గ క్షణం. భారతజట్టు ప్రదర్శన అత్యద్భుతం. ఈ టోర్నీలో టీమ్‌ఇండియా నిలకడగా రాణించింది. ఆటగాళ్లు, సహాయ సిబ్బందికి అభినందనలు వెల్లువెత్తాయి. టీమ్‌ఇండియా తొమ్మిదోసారి ఆసియా కప్ ఛాంపియన్‌గా నిలవడంపై ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా , కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ హర్షం వ్యక్తంచేశారు. పాక్‌పై భారత్ విజయం సాధించిన తీరుని ఆనంద్ మహీంద్రా ప్రశంసించారు. ఈక్రమంలో ఆసియా కప్‌పై కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కీలక వ్యాఖ్యలు చేశారు. విజయాల సంబరాల్లో మునిగి అందరూ క్రికెటర్లను ప్రశంసిస్తున్నారే తప్ప.. ఎవరూ తెర వెనక కృషిని పట్టించుకోవట్లేదని విచారం వ్యక్తంచేశారు. తరచూ జట్టు కోసం నిందలు పడే కోచ్ గంభీర్, టీమ్‌ను ఎంపిక చేసిన సెలక్టర్ల ను అభినందించాలన్నారు. జట్టు తప్పు చేస్తే ఎప్పుడూ వారే నిందలు పడతారని.. అదే టీం విజయం సాధించినప్పుడు మాత్రం ఎవరూ వారిని పట్టించుకోరని పేర్కొన్నారు. ఈసారి అన్నీ పక్కాగా చేసినందుకు కోచ్‌ను, సెలక్టర్లను అభినందిద్దాం అంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

# సద్దుల బతుకమ్మ వేడుకలు

## పల్లెలతో సహా పట్టణాల్లో ఆనందోత్సాహం

హైదరాబాద్,సెప్టెంబర్29: సద్దులబతుకమ్మపై తెలంగాణ అంతటా గందరగోళం ఏర్పడింది. ఏ రోజు జరుపుకోవాలన్న సందిగ్ధత ఏర్పాడింది. చివరకు 9 రోజులు అయితే సోమవారం, గౌరమ్మను పంపించే వ్యవహారంతో సంబంధం లేకుండా మంగళవారం, మధ్యే మార్‌ంగా కొన్ని చోట్ల బుధవారం జరుపుకోవాలని నిర్ణయించారు. ఈ యేడు ఒక్కోచోట ఒక్కోరోజు సద్దుల బతుకమ్మ నిర్వహించడం గమనార్హం. మొత్తంగా తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగ తుది అంకానికి చేరింది. సద్దుల బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ముగియనున్నాయి. గతంలో ఎప్పుడూ లేనంతగా వరదలు ముంచెత్తడడంతో హైదరాబాద్ తదిర ప్రాంతాల్లో బతుకమ్మ కళ తప్పింది. ఊరూవాడా వారం రోజులుగా బతుకమ్మ పండగ జోరుగా సాగాల్సి ఉన్నా వర్షాల భయంభయంగా ఆడపడచులు బతుకమ్మను ఆడిపాడారు. ఆడపడుచుల రాకతో గ్రామాలు కళకళలాడాల్సి ఉన్నా ఎక్కడా పెద్దగా సందడి కానరాలేదు. గతంలో సద్దుల బతుకమ్మ వేడుకలుకు పల్లెలు మొదలు పట్టణాల వరకు ముస్తాబయ్యేయి. హైదరాబాద్‌లో ప్రత్యేకంగా బతుకమ్మను నిర్వహించేవారు. సిద్దిపేట, వరగంల్ తదితర పట్టణాల్లో వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. ప్రకృతి రమణీయకతకు బతుకమ్మ నిదర్శనం. ఆశ్వయుజ మాసం శుద్ధ పాఢ్యమి నుంచి తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను వేడుకగా జరుపుకుంటారు. రంగురంగుల పూలను త్రికోణాకృతిలో పేర్చి, అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ..ఆడి, పాడతారు. అప్పుడు మహిళలు పాడే పాటలు మనసుకు హత్తుకుంటాయి. ఏరోజు ప్రత్యేకత ఆ రోజుదే. ఇలా తొమ్మిది రోజులు ఆడిన బతుకమ్మలను నీటిలో నిమజ్జనం చేసి, నైవేద్యంగా పెట్టిన ప్రసాదాన్ని ఆడపడుచులంతా పంచు కుంటారు. తొమ్మిదో రోజు వేడుకగా సద్దుల బతుకమ్మను నిర్వహించి గౌరీదేవిని సాగనంపుతారు. ఇదో రకంగా గౌరీపూజను చేయడం.. అమ్మవారికి దసరా ముందు శరన్నవరాత్రులు ఎలా జరుపుతామో తెలంగాణాలో 9రోజులపాటు బతుకమ్మ వేడుకలను అలా జరుపడం ఆనవాయితీ. ఈ 9 రోజుల్లో కూడా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి మహిళలంతా గుమిగూడా ఆడుకోవడం.

ఆడపిల్లలను ఇంటికి రప్పించి వేడుక చేయడం పెద్ద సరదా. రంగురంగుల పుష్ప సౌందర్యాల హంగులతో సింగారించుకొనే బంగరు కల్పవల్లిగా బతుకమ్మను తెలంగాణవాసులు భావిస్తారు. ఓ పళ్లెంలో గుమ్మడి ఆకులు పరచి, వాటిని పసుపు కుంకుమలతో అలంకరిస్తారు.

ముందుగా గుమ్మడి పువ్వుల్ని అమర్చి- అక్కడే తంగేడు, బీర, గన్నేరు, నిత్య మల్లె, బంతి వంటి పుష్పాల్నిపేర్చి కూర్చడం కళాత్మకంగా చేస్తారు. అదే పువ్వుల దొంతరపై తమలపాకులో పసుపు గౌరమ్మను అలంకరిస్తారు. ఆ పుష్ప సముదాయాన్నే బతుకమ్మగా వ్యవహరిస్తారు. మహిళలు లయాత్మకంగా అడుగులు వేస్తూ, చుట్టూ ప్రదక్షిణ చేస్తారు. బతుకమ్మ ఆవిర్భావం, గౌరీదేవి లీలలు, సామాజిక జీవన రీతులు, కుటుంబాల అనుబంధాలు, పురాణగాథలు, ఇతిహాస ఘట్టాల్ని వారు పాటల రూపంలో ఆలపిస్తారు. పసుపుబొట్టు పేరిట తాంబూలాలు ఇచ్చి పుచ్చుకొంటారు. బతుకమ్మను పసుపు, కుంకుమలతో ఆరాధించి వివిధ రకాల



పదార్థాల్ని నివేదన చేస్తారు. ఆటపాటల అనంతరం, ప్రతి నిత్యం జలాశయాల్లో నిమజ్జనం చేయడం ఈ సంప్రదాయంలో ఒక భాగం. ప్రకృతి స్వరూపిణిగా అమ్మవారిని భావించి, వివిధ పుష్పాలతో పేర్చి 'బతుకమ్మ'గా ఆరాధిస్తారు. పూలతో బతుకమ్మ ఆవిర్భవించడం, ఆటపాటలతో అలరింతగా వేడుక చేయడం, నిమజ్జనంతో అనంత ప్రకృతిలో సంలీనం కావడం అనేవి- జగన్మాత సృష్టి, స్థితి, లయాత్మక తత్వాలకు సంకేతాలుగా భావించాలి. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి వరకు సాగే ఈ ఉత్సవం తెలంగాణ సాంస్కృతిక సౌరభాల్ని వెదజల్లుతుంది. అందుకే మన జీవన విధానం, సామాజిక ఏకత్వానికి మన పండుగలు ప్రతీకలుగా నిలుస్తున్నాయి. తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన బతుకమ్మ పండగలో ప్రకృతి ఆరాధనతో పాటు కుటుంబ కట్టుబాటు, ఆచారాలు ఇమిడి ఉన్నాయి. ఆటపాటల నేపథ్యంగా,

నిత్య జీవన రీతికి అనుగుణంగా ఈ సంబరాల్ని కొనసాగించారు. తొమ్మిది రోజులూ గౌరీదేవి పుట్టింటికి తరలి వచ్చినట్లు భావిస్తారు. తమ ఇంటి ఆడబిడ్డగా బతుకమ్మను భావిస్తూ, ఆరాధన చేస్తారు. తొమ్మిదో రోజున సద్దుల బతుకమ్మకు సాగనంపు వేడుక నిర్వహించడం సద్దుల బతుకమ్మ ప్రత్యేకత.

# తిరుమలలో వైభవంగా బ్రహ్మోత్సవాలు

## హనుమంత వాహనంపై ఊరేగిన శ్రీవారు



తిరుమల,సెప్టెంబర్29 శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆరో రోజు సోమవారం ఉదయం 8 గంటలకు శేషాచలాధీశుడు శ్రీ కోదండ రాముని అవతారంలో ధనుస్సు, బాణం ధరించి తన భక్తుడైన హనుమంతునిపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. వాహనం ముందు భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. హనుమంతుడు భగవత్ భక్తులలో అగ్రగణ్యుడు. రామాయణంలో మారుతి స్థానం అద్వితీయం. చతుర్వేద నిష్ణాతుడుగా, లంకాభీకరుడిగా ప్రసిద్ధుడైన ఆంజనేయుడు వేంకటాద్రివాసుని మూపున వహించి దర్శనమిచ్చారు. గురు శిష్యులైన శ్రీరామ హనుమంతులు తత్వ వివేచన గావించిన మహనీయులు కనుక వాహ్య వాహకరూపంలో ఈ ఇరువురిని చూసిన వారికి పుణ్య ఫలం లభిస్తుంది. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్వర్ణరథంపై శ్రీమలయప్ప స్వామివారు భక్తులను కటాక్షిస్తారు. రాత్రి 7 గంటలకు గజవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, పలువురు బోర్డు సభ్యులు, జేఈవో వీరబ్రహ్మం, సివిఎస్వో మురళి కృష్ణ,

# రాష్ట్రంలో ఫుల్‌గా రియల్‌ఎస్టేట్ దందా

## రాష్ట్రాన్ని దోచుకుంటున్న రేవంత్ తెలంగాణ ఆస్తులను ప్రైవేటు కంపెనీలకు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్29

సీఎం రేవంత్‌రెడ్డికి రియల్‌ఎస్టేట్ దందా తప్పిదే ఇంకేం తెలియదని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ దందా ఫుల్‌గా నడుస్తున్నదని ఆరోపించారు. ఓ పథకం ప్రకారం ఎల్ అండ్ టీ సంస్థపై ఒత్తిడి తెచ్చి హైదరాబాద్ మెట్రో నుంచి తప్పించారని, తద్వారా రూ.వెయ్యి కోట్లు లాభం పొందాడన్నారు. రాష్ట్ర ప్రజలపై రూ.15 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రో ప్రజలకు అందుబాటులో లేకుండా చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ మెట్రోకు ఉన్న రూ.35వేల కోట్ల ఆస్తులను ఆదాని, మెగాకి కట్టబెట్టడానికి ప్రణాళిక సిద్ధం చేశారన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీ ప్రజలను మోసం చేసి తెలంగాణ ప్రజలపై రుద్దాలని చూస్తున్నారని చెప్పారు. ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రి అంటేనే ప్రకలకు ఒక జోక్ అయిందని ఎద్దేవా చేశారు. పెరుగుతున్న జనాభాకు ఇంకో 50 ఏండ్లకు సరిపోయే పద్ధతుల్లో మెట్రోను మూడు ఫేజ్‌ల్లో విస్తరించాలని కేసీఆర్ ఆనాడు చెప్పారని గుర్తుచేశారు. దీనికి క్యాబినెట్ సమావేశంలో చర్చ చేసి, మంత్రుల అభిప్రాయాలను తీసుకొని అవసరమున్న చోట మెట్రో విస్తరణ చేయడానికి ప్రణాళికలు చేశారని తెలిపారు. మూడు ఫేజ్‌ల్లో హైదరాబాద్‌లోని అన్ని ప్రాంతాల ప్రజలకు అనువుగా ఉండేవిధంగా, శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు కలుపుతూ మెట్రోను కట్టాలని కేసీఆర్ ప్రణాళికలు చేశారన్నారు. ముఖ్యమంత్రి ఒక మాట మాట్లాడితే, మంత్రులు, ఎమ్మెల్యేలు మరో మాట మాట్లాడుతున్నారు. ఫ్యూచర్ లేని సిటీ ఫ్యూచర్ సిటీ అన్నారు. జనమే లేని చోట, ఇండ్లు లేని చోట, జనావాసాలు లేని చోట ఫోర్త్ సిటీకి రోడ్లు వేస్తా, మెట్రో తీసుకోపోతా అని రేవంత్ రెడ్డి అంటున్నాడని మండిపడ్డారు. గురుశిష్యులు ఇద్దరు కలిసి ఒకే రైలులో అమరావతికి వెళ్తారా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క తట్టెడు మట్టి కూడా వేయలేదు. స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయి అని ప్రజలు నమ్మడం లేదని, ఈ ప్రభుత్వంపై విశ్వాసం లేదన్నారు.వీళ్ళు ప్రభుత్వాన్ని నడుపుతున్నారా? సర్కస్ నడుపుతున్నారా?. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మైక్ ముందు ట్రిపుల్ ఆర్ రోడ్డు వెంటనే పూర్తి చేస్తామని అంటాడు.. బాధితులు వెళ్తే అది ఇప్పట్లో అవ్వదు వెళ్లిపోండి అని అంటాడు. సినిమాలకు ముందు రోజు టికెట్ రేట్లు పెంచితే, తనకు తెలియకుండా పెంచారు అని అంటాడని విమర్శించారు. మరో మంత్రి జూపల్లి కృష్ణారావు లిక్కర్ బ్రాండ్లను తనకు తెలియకుండా మార్చారని, నోటిఫికేషన్లు ఇచ్చారని అంటాడని మండిపడ్డారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నిరుద్యోగులకు ఇస్తామన్న ఉద్యోగాలు ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసింది అంటాడు.. మళ్ళీ పొద్దుగాల రేవంత్ రెడ్డికి, నాకు మధ్య గ్యాప్ ఏమి లేదని అంటాడని ఎద్దేవా చేశారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ఈ ప్రభుత్వంలో కమిషన్ల దందా నడుస్తుంది.. పొల్యూషన్ చేస్తున్న కంపెనీలను తగలబెడుతా అని అంటాడు. ఎల్లారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు నా నియోజకవర్గంలో వరదలు వచ్చాయి, మా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ప్రపంచ బ్యాంకుకు లేఖ రాశాడు. ప్రపంచ బ్యాంకు కేంద్రం అనుమతి లేకుంటే రాష్ట్ర ప్రభుత్వానికే అప్పు ఇవ్వదు, ఆయన తన నియోజకవర్గానికి అప్పు ఇవ్వాలని లేఖ రాశాడు. చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అసలు రిజర్వేషన్లే సరిగ్గా చేయలేదని చీఫ్ సెక్రటరీకి లేఖ రాశాడు. అసలు ఈ ప్రభుత్వంలో ఏం నడుస్తుందని జగదీశ్ రెడ్డి ప్రశ్నించారు.




# స్పెషల్ FD సహా వీటికి సెప్టెంబర్ 30 లాస్ట్ ఛాన్స్.. మిస్సైతే మీకే లాస్..



## స్విట్జర్లాండ్‌లో రుద్రాక్షకు భలే డిమాండ్

న్యూఢిల్లీ: భారతీయ ఆధ్యాత్మికతకు ప్రతీక అయిన రుద్రాక్షలు ఇప్పుడు అంతర్జాతీయ వెల్‌నెస్ మార్కెట్‌లో కీలక స్థానం ఏర్పడింది. ప్రధానంగా స్విట్జర్లాండ్‌లో భారతీయ ప్రవాసులే కాకుండా, స్థానిక ప్రజలు కూడా రుద్రాక్షల కోసం విపరీత మైన ఆసక్తి కనబరుస్తున్నారు. ఇదిభారత ఎగుమతిదారులకు అద్భుతమైన అవకావమని అధికారులు చెబుతున్నారు. వచ్చే నెల 1 నుంచి అమలులోకి రానున్న ఇండియా-ఈఎఫ్‌టీఏ వాణిజ్య, ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (టీఈపీఏ).. ఇందుకు ప్రధాన దోహదకారి కానుందని అధికారులంటున్నారు. 2024-25లో భారత్ రూ.0.97 కోట్ల విలువైన రుద్రాక్షను ఎగుమతి చేసింది. ప్రవాస భారతీయులే కాకుండా స్థానిక స్విస్ ప్రజల్లో వెల్‌నెస్, యోగాపై పెరుగుతున్న ఆసక్తిని ఆసరా చేసుకుని జ్యూరిచ్‌లోని యోగా ఆన్‌లైన్ స్టోర్లు, వెల్‌నెస్ దుకాణాలు శరీరాన్ని చల్లబరిచే శక్తి కలిగిన ఉత్పత్తులుగా రుద్రాక్షకు ప్రచారం కల్పిస్తున్నాయి.




సెప్టెంబర్ మంత్ ఎండింగ్ వచ్చింది. ఈ సమయంలో పలు ఆర్థిక గడువులు, ఫిక్స్‌డ్ డిపాజిట్ లపై ఉన్న ప్రత్యేక ఆఫర్లు, ఇన్వెస్ట్‌మెంట్ ఆప్షన్లు ముగుస్తాయి. కాబట్టి ఈ నెలలో ఎలాంటి కీలక డెడ్‌లైన్లు ఉన్నాయి? ఏ ఆఫర్లు క్లోజ్ అవుతు న్నాయి? ఇవి మీ ఆదాయంపై లేదా పొదుపుపై ఎలా ప్రభావం చూపుతాయనే విషయాలను ఇప్పుడు చూద్దాం. స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ గడువు ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ వంటి అనేక బ్యాంకులు ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందించే స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ స్కీమ్‌లను అందిస్తున్నాయి. ఇండియన్ బ్యాంక్ 444-రోజుల, 555-రోజుల స్పెషల్ స్కీమ్‌లను అందిస్తున్నాయి. ఈ స్పెషల్‌లలో పెట్టుబడి పెట్టడానికి గడువు సెప్టెంబర్ 30, 2025 వరకు మాత్రమే ఉంది. బ్యాంక్ 444, 555, 700 రోజుల స్పెషల్ లకు కూడా సెప్టెంబర్ 30, 2025 గడువు ఉంది. ఈ ఆఫర్లు మీ సొమ్మును లాభదాయకంగా పెట్టుబడి చేసేందుకు అవకాశాన్ని అందిస్తాయి. ఈ గడువును మిస్ చేస్తే, మీరు ఈ ఆకర్షణీయ వడ్డీ రేట్లను కోల్పోయే ఛాన్సుంది.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు నేషనల్ పెన్షన్ సిస్టమ్ నుంచి యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ (%ఖూా%)కి మారడానికి సెప్టెంబర్ 30, 2025 వరకు గడువు ఉంది. ఈ మార్పు మీ భవిష్యత్తు పెన్షన్ ప్రయోజనాలను ప్రభావితం చేస్తుంది. కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి.

### జన్ ధన్ ఖాతాల

గవర్నర్ సంజయ్ మల్హోత్రా ప్రకటించిన ప్రకారం, 10 సంవత్సరాలు పూర్తి చేసిన చాలా జన్ ధన్ ఖాతాలకు రీ-%ఖ్జ% అవసరం. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి, పబ్లిక్ సెక్టార్ బ్యాంకులు సెప్టెంబర్ 30, 2025 వరకు పంచాయతీ స్థాయిలో రీ-%ఖ్జ% పూర్తి చేయాలి. మీ ఖాతా యాక్టివేట్‌లో ఉండేందుకు ఈ గడువు లోపల రీ-%ఖ్జ% పూర్తి చేసుకోండి మరి.



## మరో పావు శాతం రెపో కోత

ముంబై: ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అధ్యక్షతన ద్రవ్య విధాన కమిటీ (ఎంపీసీ) నేటి నుంచి మూడు రోజుల పా టు భేటీ అవుతోంది. వచ్చే రెండు నెలల పాటు అమలులో ఉండే ద్వైమాసిక ద్రవ్య, పరపతి విధానాన్ని బుధవారం మల్హోత్రా ప్రకటించనున్నారు. అయితే ఈ సారి కూడా కీలక రెపోరేటును ఎంపీసీ యథాతథంగా ప్రస్తుత 5.5 శాతం వద్దే ఉంచుతుందా లేక మరో పావు శాతం తగ్గిస్తుందా అనే అంశంపై ఆర్థిక నిపుణుల్లో భిన్నాభిప్రాయాలు వెలువడుతున్నాయి. ఎస్‌బీఐ రీసెర్చ్ మాత్రం రెపోరేటును ప్రస్తుత 5.5 శాతం నుంచి 5.25 శాతానికి కుదించే అవకాశం ఉందని అంచనా వేసింది. రిటైల్ ద్రవ్యోల్బణం ఆర్‌బీఐకి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం 4% కన్నా దిగువనే ఉండడం ఇందుకు ప్రధానంగా దోహదం చేస్తుందని తెలిపింది. క్రిసిల్ ప్రధాన ఆర్థికవేత్త ధర్మకీర్తి జోషి కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశారు.

మళ్లీ యథాతథ స్థితే !

కొనసాగించే అవకాశమే ఎక్కువనే వాదన కూడా వినిపిస్తోంది.

## ఉల్లిపాయలను నేరుగా తినడం ఇష్టం లేదా..?

### అయితే వాటితో టీ ఇలా తయారు చేసి తాగండి.. ఎన్నో లాభాలు కలుగుతాయి..!



ఉల్లిపాయలను మనం రోజువారి ఆహారంలో భాగంగా తింటూనే ఉంటాం. ఉల్లిపాయలను మనం రోజూ కూరల్లో లేదా వివిధ రకాల వంటల్లో వేస్తుంటాం. దీని వల్ల వంటలకు చక్కని రుచి వస్తుంది. ఉల్లిపాయలను కొందరు రోజూ పచ్చిగానే తింటుంటారు. అయితే ఉల్లిపాయలు ఘాటుగా ఉంటాయి కనుక కొందరు పచ్చిగా తినేందుకు ఇష్టపడరు. పైగా ఉల్లిపాయలను తింటే నోరు వాసన వస్తుంది. కనుక ఉల్లిపాయలను తినేందుకు కొందరు ఇష్టపడరు. అయితే ఉల్లిపాయలతో టీ తయారు చేసి తాగవచ్చు. దీంతో అనేక లాభాలు కలుగుతాయి. ఉల్లిపాయలను పచ్చిగా తింటే ఎలాంటి లాభాలు కలుగుతాయో, దీంతో టీ తయారు చేసి తాగినా కూడా అలాంటి లాభాలే కలుగుతాయి. పైగా ఘాటుదనం కాస్త తగ్గుతుంది. నోరు కూడా వాసన రాదు. కనుక ఉల్లిపాయల టీని ఎవరైనా సరే తాగవచ్చు. దీంతో అనేక ప్రయోజనాలను పొందవచ్చు.

సీజనల్ వ్యాధులకు చెక్..

ఉల్లిపాయల టీని పలు సంప్రదాయ వైద్య విధానాల్లో ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. ఇది గొంతు సమస్యలను తగ్గిస్తుంది. దగ్గు నుంచి ఉపశమనం లభించేలా చేస్తుంది. ఉల్లిపాయల్లో క్వర్సెటిన్, ఇతర యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి కనుక ఇవి యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ వైరల్ గుణాలను కలిగి ఉంటాయి. ఇవి ఇన్ ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తాయి. దీంతో సీజనల్ వ్యాధులకు చెక్ పెట్టవచ్చు. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల్లో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీని వల్ల శరీరం ఇన్‌ఫెక్షన్లు, వ్యాధులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. దీంతో రోగాల నుంచి త్వరగా బయట పడవచ్చు.

జీర్ణ వ్యవస్థకు..

ఉల్లిపాయల్లో ఉండే క్వర్సెటిన్ యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటుంది కనుక శరీరంలోని తీవ్రమైన వాపులు సైతం తగ్గిపోతాయి. ముఖ్యంగా కీళ్ల నొప్పులు, ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. కీళ్ల నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ఉల్లిపాయల టీ సహజసిద్ధమైన ఎక్స్ పెక్టోరెంట్ గా పనిచేస్తుంది. ఇది గొంతు, ఊపిరితిత్తులలో ఉండే కఫాన్ని తొలగిస్తుంది. దీని వల్ల ఛాతి పట్టేయడం, ముక్కు దిబ్బడ వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. బ్రాంకైటిస్ తగ్గుతుంది.

## అరటి పువ్వును తినడం వల్ల ఇన్ని లాభాలు ఉన్నాయా..?

### తెలిస్తే వెంటనే తినడం ప్రారంభిస్తారు..!



అరటి పువ్వులో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మలబద్ధకం తగ్గేలా చేస్తుంది. జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను వృద్ధి చేస్తుంది. ఇది జీర్ణ సమస్యలు రాకుండా చూస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫైబర్ వల్ల కడుపు నిండిన భావన కలుగుతుంది. ఆహారం తక్కువగా తింటారు. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది. అరటి పువ్వులో ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు, టానిన్స్ అధికంగా ఉంటాయి. ఇవన్నీ శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ల జాబితాకు చెందుతాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ ను తొలగిస్తాయి. దీని వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు. అరటి పువ్వులో పొటాషియం, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బీపీని నియంత్రిస్తాయి. దీని వల్ల రక్త సరఫరా మెరుగు పడుతుంది.

షుగర్ లెవల్స్‌కు..

అరటి పువ్వు గ్లైసీమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. కనుక దీన్ని తింటే షుగర్ లెవల్స్ అమాంతం పెరగవు. దీని వల్ల డయాబెటిస్ అదుపులో ఉంటుంది. పైగా ఈ పువ్వులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, ఫైబర్ వల్ల ఇన్సులిన్‌ను శరీరం మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గి డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అరటి పువ్వులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. దీని వల్ల రోగ నిరోధక వ్యవస్థ పటిష్టంగా మారుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. శరీరంలోని వాపులు తగ్గిపోతాయి. మహిళలు రుతు సమయంలో ఈ పువ్వులను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ పువ్వులను తినడం వల్ల అతిగా రక్తస్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. కడుపు నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. నెలసరి సక్రమంగా వస్తుంది. రుతు సమస్యలు తొలగిపోతాయి.

రక్తహీనత తగ్గేందుకు..

అరటి పువ్వును తింటే బాలింతల్లో పాలు బాగా పడతాయి. ఈ పువ్వుల్లో ఐరన్ అధికంగఉ ంటుంది.కనుక ఈ పువ్వులను తింటే హిమోగ్లోబిన్ ఉత్పత్తి అవుతుంది. ఎర్ర రక్త కణాలు వృద్ధి చెందుతాయి. దీంతో రక్తహీనత తగ్గుతుంది. నీరసం, అలసట నుంచి బయట పడవచ్చు. అరటి పువ్వును కూరగా లేదా పచ్చడి రూపంలో తయారు చేసి తినవచ్చు. దీన్ని సలాడ్స్‌లోనూ వేసుకోవచ్చు. దీంతో సూప్‌లను కూడా తయారు చేసి తింటారు. ఇలా అరటి పువ్వును తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## పొట్ట చుట్టూ కొవ్వు తగ్గాలంటే ఎలాంటి ఆహారం తీసుకోవాలి..

పొట్టచుట్టూ, కడుపులోని అవయవాలపై పేరుకునే కొవ్వును విసరల్ ఫ్యాట్ అంటారు. చర్మం కింద పేరుకునే కొవ్వును సబ్ క్యుటేనియస్ ఫ్యాట్ అంటారు. విసరల్ ఫ్యాట్ అధికంగా ఉంటే జీవనశైలి వ్యాధులు వస్తాయి.

పొట్టచుట్టూ, కడుపులోని అవయవాలపై పేరుకునే కొవ్వును విసరల్ ఫ్యాట్ అంటారు. చర్మం కింద పేరుకునే కొవ్వును సబ్ క్యుటేనియస్ ఫ్యాట్ అంటారు. విసరల్ ఫ్యాట్ అధికంగా ఉంటే జీవనశైలి వ్యాధులు వస్తాయి. ముఖ్యంగా మధుమేహం, ఫ్యాటీ లివర్, గుండె జబ్బులు, కొన్ని రకాల క్యాన్సర్‌లు వచ్చే అవకాశం పెరుగుతుంది. అధికంగా ప్రాసెస్ చేసిన ఆహారం, మైదా, పాలిష్ చేసిన బియ్యం, చక్కెర, బెల్లం వంటి తీపి పదార్థాలు, నూనెలో వేయించిన పదార్థాలు తీసుకోవడం, వేళకానివేళ భుజించడం, రాత్రిపూట ఎక్కువగా తినడంతోపాటు అసలు శారీరక శ్రమ లేకపోవడం వల్ల పొట్ట చుట్టూ కొవ్వు పేరుకుంటుంది. ఈ కొవ్వు తగ్గాలంటే ఆహారంలో, జీవనశైలిలో మార్పులు తప్పని సరి. ఆహారంలో కూరగాయలు, ఆకుకూరలు అధికంగా తీసుకోవాలి. నూనెలో వేయించినవి, క్యాలరీలు అధికంగా ఉన్న ఆహారానికి దూరంగా ఉండాలి. రోజూ అరగంట పాటు శారీరక శ్రమ లేదా వ్యాయామం చేయాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే క్రమంగా పొట్ట చుట్టూ పేరుకున్న కొవ్వును తగ్గించుకోవచ్చు. బరువు తగ్గేకొద్దీ శరీరంలోని కొవ్వు అన్ని భాగాల నుండీ కొద్దికొద్దిగా తగ్గుతుంది. కాబట్టి రెండు వారాలకోసారి నడుము కొలత చూసుకోవాలి. యోగా, నడక లాంటి తేలికపాటి



వ్యాయామాలతో నెలకు ఒకటిన్నర నుండి రెండున్నర సెంటీమీటర్ల మేరకు మాత్రమే నడుము కొలత తగ్గుతుంది. పొట్ట చుట్టూ కొవ్వు పేరుకోవడానికి సమయం పట్టినట్టే, తగ్గడానికీ అధిక సమయం పడుతుందని గ్రహించాలి.

## టీమిండియాకు చిరంజీవి, పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు

**తెలుగుతేజానికి ప్రశంసల వెల్లువ**






ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత క్రికెట్ జట్టు పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి, చారిత్రక మైలురాయిని చేరుకుంది. ఈ అద్భుత విజయంతో దేశవ్యాప్తంగా సంబరాలు అంబరాన్నంటాయి. భారత జట్టు ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం పై ప్రముఖులు ప్రశంసలు కురిపించారు. యువ ఆటగాడు తిలక్ వర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడడంతో అతనిపై కూడా ప్రశంసల వర్షం కురుస్తుంది. తాజాగా మెగాస్టార్ చిరంజీవి తన సోషల్ మీడియాలో.. ఆసియా కప్ ఫైనల్‌లో పాకిస్థాన్‌పై టీమిండియా చూపించిన ప్రదర్శన అద్భుతం. టీమ్ ప్రదర్శించిన పోరాట స్ఫూర్తి, నైపుణ్యం, సంయమనం మెచ్చుకోవల్సిందే. ప్రత్యేకంగా తిలక్ వర్మకు అభినందనలు. ప్రతి భారతీయుడికి ఇది గర్వకారణం" అని తెలిపారు. టాలీవుడ్ హీరో ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా భారత జట్టు సభ్యులపై ప్రశంసలు కురిపిస్తూ పోస్ట్ పెట్టారు. టీమ్ ఇండియా మరోసారి తమ సత్తా చూపించింది. తొమ్మిదోసారి ఆసియా కప్ టైటిల్ కైవసం చేసుకుంది. జట్టు సమష్టికృషితోనే ఈ చారిత్రక విజయం సాధ్యమయ్యింది అని అన్నారు. ఇది మన భారతదేశానికి ముందస్తు దసరా కనుక. దీన్ని దేశమంతా సెలబ్రేట్ చేసుకుంటుంది అని పవన్ కళ్యాణ్ పోస్ట్ చేయగా, ఇది కూడా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. తమిళ, మలయాళ సినీ తారలు కూడా భారత జట్టును అభినందించారు. మలయాళ సూపర్ స్టార్లు మమ్ముట్టి, మోహన్ లాల్, తదితరులు భారత జట్టు విజయాన్ని మెచ్చుకున్నారు. మమ్ముట్టి మాట్లాడుతూ, "టీమిండియా కేవలం ఆసియా కప్ గెలవడమే కాకుండా, అన్ని మ్యాచ్‌లలో పకడ్బందీగా ఆధిపత్యం చూపించింది. ఇది వారి అసాధారణ సామర్థ్యాన్ని నిరూపిస్తుంది" అని పేర్కొన్నారు. యువ నటుడు నిఖిల్ సిద్ధార్థ్ కూడా తన ఆనందాన్ని ట్విట్టర్‌లో పంచుకున్నారు. ఈ విజయం భారత క్రికెట్‌కి గర్వకారణం. తిలక్ వర్మ మంచి ఆటగాడు, అతని ప్రదర్శన చాలా అద్భుతంగా ఉంది అంటూ అభినందనలు తెలిపారు.

## మనల్ని మనం ప్రేమించడమే నిజమైన ప్రేమ సమంత

టాలీవుడ్ స్టార్ నటి సమంత మళ్లీ తన వ్యక్తిగత జీవితం, ఆలోచనలు గురించి ఓపెన్‌గా మాట్లాడారు. సోషల్ మీడియాలో షేర్ చేసిన ఇప్పుడు హాట్ టాపిక్ అయింది. సమంత చెప్పినదాని ప్రకారం, 20 ఏళ్ల వయసులో తాను గుర్తింపు కోసం పరుగులు పెట్టి, రెస్ట్ లేకుండా జీవితం గడిపేసిందని, ఆ ప్రక్రియలో తనను తాను కోల్పోయానని పేర్కొన్నారు. ప్రేమ అంటే ఏమిటో ఎవరూ చెప్పలేదు. కానీ 30 ఏళ్లకు వచ్చేసరికి మహిళలు చూసే ప్రతి విషయం భిన్నంగా ఉంటుంది. అందం, ఆలోచనల్లో మార్పు వస్తుంది" అని చెప్పారు. మనల్ని మనమే ప్రేమించుకోవడమే నిజమైన ప్రేమ అని ఇప్పుడు అర్థమైంది. నా ఆలోచన విధానాన్ని పూర్తిగా మార్చుకున్నాను. గతంలో చేసిన తప్పుల జ్ఞాపకాలను మోయడం మానేశాను. ప్రతి అమ్మాయి కూడా ఇలాగే ముందుకు సాగాలని కోరుకుంటున్నాను" అంటూ భావోద్వేగంగా మాట్లాడారు. ఇక అభిమానులకు పలు విషయాల గురించి సూచించిన సమంత.. జీవితాన్ని ఆస్వాదించండి, పరుగు తగ్గించండి. మీరు మీలా ఉన్నప్పుడే గర్వంగా, ధైర్యంగా, ఆనందంగా ఉండగలరు. అప్పుడే నిజమైన స్వేచ్ఛ అనుభూతి వస్తుంది" అని చెప్పారు. ఈ వ్యాఖ్యలతో సమంత చైతన్యతో విడాకుల తర్వాత ఎదుర్కొన్న ఒత్తిడి నుంచి బయటపడే ప్రయత్నం చేస్తోందని, ఇంకా పూర్తిగా తేరుకోలేదని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే ఆమె చెప్పిన మాటల్లో కొత్త ఆత్మవిశ్వాసం కనిపిస్తోంది. కెరీర్ మొదట్లో ఎన్నో ఇబ్బందులు పడ్డ సమంత ఆ తర్వాత మెల్లగా నిలదొక్కుకొని స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పెద్ద హీరోలతో సినిమాలు చేస్తూ ఓ రేంజ్‌కి వెళ్లిన తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్యని వివాహం చేసుకుంది. నాలుగేళ్ల తర్వాత ఎందుకో వారిరివురు విడిపోయారు. ఇప్పటికీ వారి విడాకులకి సంబంధించి క్లారిటీ లేదు. ఇక మయోసైటిస్ బారిన పడి చాలా ఇబ్బందులు ఎదుర్కొన్న సమంత క్రమంగా కోలుకొని కెరీర్‌పై ఫోకస్ పెట్టింది. ఫ్యామిలీ మ్యాన్, సిటాడెల్: హనీ, బన్నీ లాంటి సినిమాలతో సమంత క్రేజ్ బాలీవుడ్‌కి కూడా పాకింది. ప్రస్తుతం నిర్మాతగా కూడా సత్తా చాటుతుంది.



## నందమూరి తారకరత్న జ్ఞాపకాల్లో ఆలక్య



ఒకటో నంబర్ కుర్రాడు' సినిమాతో హీరోగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టాడు నందమూరి తారకరత్న. ఎన్నో సినిమాల్లో కథానాయకుడిగా నటించి మెప్పించారు. కేవలం హీరోగానే కాకుండా విలన్ గానూ అదరగొట్టాడీ నందమూరి హీరో. అమరావతి సినిమాలో తారకరత్న విలనిజానికి ఏకంగా నంది అవార్డు కూడా వచ్చింది. తాత ఎన్టీఆర్ లాగే సినిమాలతో పాటు రాజకీయాల్లోనూ రాణించాలనకున్న తారకతర్న ఊహించని విధంగా చిన్న వయసులోనే ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయాడు. 2024 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు ముందు నారా లోకేష్ యువగళం పాదయాత్రలో పాల్గొన్న అతను గుండెపోటుకు గురయ్యాడు. సుమారు 23 రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొందిన తర్వాత 2023 ఫిబ్రవరి 18 శివరాత్రి రోజున తుదిశ్వాస విడిచాడు. తారకరత్న మరణంతో నందమూరి కుటుంబ సభ్యులు, అభిమానులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఇక ప్రేమించి పెళ్లి చేసుకున్న అతని భార్య అలేఖ్యా రెడ్డి ఇప్పటికీ ఈ విషాదాన్ని జీర్ణించుకోలేకపోతోంది. నిత్యం తారకరత్న తో గడిపిన మధుర క్షణాలను గుర్తు చేసుకుంటూ జీవితాన్ని గడుపుతోంది. తన ముగ్గురు పిల్లలతో కలిసి తారకరత్నకు నివాళు లర్పించింది.

## క్యూట్ ఫొటోలు షేర్ చేసిన రీతూ వర్మ



తెలుగమ్మాయి రీతూ వర్మ గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. చైల్డ్ ఆర్టిస్ట్ గా కెరీర్ ప్రారంభించిన ఈ భామ ఇప్పుడు హీరోయిన్‌గా మారిన సినిమాలు చేస్తోంది.

తెలుగుతో పాటు తమిళ్ లోనూ వరుసగా సినిమాలు చేస్తూ ఆకట్టుకుంటుంది ఈ అమ్మడు. కెరీర్ బిగినింగ్ లో పలు షార్ట్ ఫిలిమ్స్ లోనూ నటించింది ఈ భామ. ఆతర్వాత సినిమాల్లోకి వచ్చింది. ఎన్టీఆర్ హీరోగా నటించిన బాద్షా సినిమాలో చైల్డ్ ఆర్టిస్ట్ గా హీరోయిన్ చెల్లి పాత్రలో మెరిసింది. ఆ తర్వాత కొంత గ్యాప్ ఇచ్చింది. ఇక హీరోయిన్ గా మారి తొలి సినిమాతోనే ఆకట్టుకుంది. 2013లో ప్రేమ ఇష్క్ కాదల్ అనే సినిమాలో హీరోయిన్ గా చేసింది రీతూ వర్మ. ఈ సినిమా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోకపోయినా.. ఈ చిన్నది తన నటనతో మెప్పించింది. ఆతర్వాత నా రాకుమారుడు, ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాల్లో హీరోయిన్ గా చేసి ఆకట్టుకుంది. ఇక 2016లో వచ్చిన పెళ్ళిచూపులు సినిమా ఈ బ్యూటీకి మంచి క్రేజ్ తెచ్చిపెట్టింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. నిన్నిలా నిన్నిలా, టక్ జగదీష్, ఒకే ఒక జీవితం, కణం, ఆకాశం,

మార్క్ ఆంటోని సినిమాలు చేసింది. ఈ భామ నటనకు ప్రాధాన్యత ఉన్న సినిమాల ఎంచుకుంటూ రాణిస్తుంది. ఇటీవలే శ్రీవిష్ణుతో స్వాగ్ , సందీప్ కిషన్ తో మజాకా సినిమాలు చేసింది. ఈ రెండు సినిమా అంతగా ఆకట్టుకోకపోయినా యావరేజ్ గా మిగిలాయి. ఇప్పుడు ఈ చిన్నది ఓ వెబ్ సిరీస్ తో ప్రేక్షకుల ముందు రానుంది. దేవిక అండ్ డానీ అనే టైటిల్ తో ఈ వెబ్ సిరీస్ రానుంది.



## తండ్రి అడుగుజాడలో అజిత్ కుమారుడు

తన విజయాల వెనుక భార్య షాలిని హస్తం ఎంతో ఉందని చెబుతూ ప్రముఖ తమిళ నటుడు అజిత్ కుమార్ తాజా ఇంటర్వ్యూలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. రీసెంట్‌గా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలను ఎలా బ్యాలెన్స్ చేస్తున్నారన్న విషయంపై స్పందించారు. భార్య షాలిని సహకారం లేకపోతే తాను ఇంతదూరం రావడం సాధ్యపడేదికాదని అజిత్ స్పష్టంగా పేర్కొన్నారు.

"మేము 2002లో పెళ్లి చేసుకున్నాం. అప్పటినుంచి ఆమె నాకు బలంగా నిలిచింది. నేను రేసింగ్‌కు తిరిగి వచ్చినప్పుడు కూడా ఆమె నాతోపాటే వచ్చేది. ఇంటి విషయాలు, పిల్లల సంరక్షణ, నా పనులపై దృష్టి అన్నింటినీ సమర్థంగా నిర్వహించేది అని ఆయన అన్నారు. పిల్లలు పుట్టిన తర్వాత షాలిని ఎక్కువగా ఇంటికే పరిమితమైపోయినా, మోటార్ స్పోర్ట్స్ పట్ల ఆసక్తిని మాత్రం కొనసాగిస్తోందని తెలిపారు. తన కుమారుడు గో-కార్టింగ్ ప్రారంభించిన విషయాన్ని వెల్లడించిన అజిత్, "అతను రేసింగ్‌ను కొనసాగిస్తాడో లేదో అతడే నిర్ణయించాలి. సినిమాలు అయినా, రేసింగ్ అయినా నేను నా అభిప్రాయాలను పిల్లలపై రుద్దను. వారు తమ ఇష్టమైన దారిని ఎంచుకోవాలి. వారికి నేను పూర్తి మద్దతు ఇస్తాను," అని అన్నారు. వృత్తిపరంగా తరచూ ప్రయాణాల్లో ఉండడం వల్ల పిల్లలతో గడిపే సమయం కొంత మేర కోల్పోతున్నానని, కానీ నిజంగా ప్రేమించే పనిని చేస్తే కొన్ని త్యాగాలు అవసరమేనని భావోద్వేగంగా పేర్కొన్నారు. ప్రొఫెషనల్ రేసర్‌గా అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించిన అజిత్ ఇటీవల 24హెచ్ దుబాయ్ కారు రేసింగ్ పోటీలో తన జట్టుతో కలిసి మూడో స్థానం సాధించగా, ఇటలీలో జరిగిన 12 రేస్‌లోనూ మూడో స్థానం దక్కించుకున్నారు.

## నేచురల్స్ లుక్స్‌లో డింపుల్‌హయతి



అందం అభినయం ఉన్నా కూడా చాలా మంది హీరోయిన్స్ అదృష్టం కలిసి రాక రేస్ లో వెనకపడుతున్నారు. సినిమా అవకాశాలు అందుకుంటున్నా కూడా సరైన హిట్స్ లేక స్టార్ డమ్ తెచ్చుకోలేకపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నప్పటికీ అంతగా గుర్తింపు తెచ్చుకోలేక పోతున్నారు. వారిలో డింపుల్ హయాతి ఒకరు. అందం అభినయం ఉన్న ఈ గ్లామర్ బ్యూటీ తన వయ్యారంతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకుంది. ఇక తెలుగు, తమిళ్, హిందీ భాషల్లోనూ సినిమాలు చేసింది. కానీ అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. హీరోయిన్ గానే కాదు.. గెస్ట్ రోల్స్ చేసింది. అలాగే స్పెషల్ సాంగ్ కూడా చేసింది.. అయినా స్టార్ డమ్ అందుకోలేకపోయింది. డింపుల్ హయాతి 2017లో 'గల్ఫ్' సినిమాతో సినీరంగంలోకి వచ్చింది. ఆతర్వాత 2019లో యురేక సినిమాలో నటించింది. అయినా కూడా గుర్తింపు రాలేదు. అదే సమయంలో వరుణ్ తేజ్ నటించిన 'గద్దలకొండ గణేష్' సినిమాలో 'జర్ర జర్ర ' పాటలో నటించింది. ఈ పాటలో హాట్ లుక్ లో మెరిసి ఆకట్టుకుంది. ఆతర్వాత రవితేజ నటించిన ఖిలాడీ సినిమాలో మరోసారి తన గ్లామర్ తో ఆకట్టుకుంది. చివరిగా రామబాణం అనే సినిమాలో కనిపించింది.